TGTEL/25/A0880

# నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

> ఉత్తములతో స్నేహం అత్తరు దుకాణానికి వెళ్లడంలాంటిది, అక్కడ మనం ఏంకొనకపోయినా కొంత సువాసనని పీలుస్తాం
> – రమణ మహర్షి


మల్కాజిగిరి  సంపుటి : 01  సంచిక : 06  శుక్రవారం, ఫిబ్రవరి 06, 2026 ,  పేజీలు - 08  వెల : 4/-

# రాజకీయాల్లో డబ్బుతో కాదు నమ్మకంతో గెలుస్తాం

**కరీంనగర్, ఫిబ్రవరి 05:** రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్ధాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.



# వార్డుల బరిలో 12,993 మంది మున్సిపల్ పోరు రసవత్తరం



**హైదరాబాద్ :** 2026 మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య తేలింది. ఆ వెంటనే ప్రచారం షురూ అయింది. ఈ మేరకు రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీల్లోని వార్డుల్లో, 7 కార్పొరేషన్ల డివిజన్ల పరిధిలో 12,993 మంది పోటీలో నిలిచారు. ఆయా అర్బన్ లోకల్ బాడీ (యూఎల్‌బీ)ల్లో 2996 వార్డులు, డివిజన్లు ఉన్నాయి. వాటి కోసం 20,313 మంది అభ్యర్థులు 29,694 నామినేషన్లను దాఖలు చేశారు. 2026: మొత్తం నామినేషన్లలో 10,084 నామినేషన్లు స్క్రూటినీలో వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. మిగతా 19,610 నామినేషన్లు చెల్లుబాటు అయినట్టుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. నామినేషన్ల తిరస్కరణ అనంతరం 6,701 మంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో 2996 వార్డులు, డివిజన్లలో 12,993 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 2026: వార్డులు, డివిజన్లలో పోటీ చేసిన అభ్యర్థుల్లో పార్టీల బీఫామ్ ఇచ్చిన వారికి ఆయా పార్టీల గుర్తులు కేటాయించారు. 2018 నాటి ఉత్తర్వుల ప్రకారం.. స్వతంత్ర అభ్యర్థులకు ఫ్రీ సింబల్స్ కేటాయించారు. పోటీ ఉన్నచోట డ్రా పద్ధతిన ఆయా గుర్తులను కేటాయించారు. ఆ తర్వాత వెంటనే నిన్నటి నుంచే ప్రచారం మొదలు పెట్టారు. ఇంటింటి ప్రచారం కొనసాగుతున్నది. దీంతోపాటు సోషల్ మీడియా ప్రచారంతో అన్ని వేదికలు మార్మోగుతున్నాయి.

# వీధి దీపాలు వెలిగించేందుకు ఈ ప్రభుత్వం వద్ద డబ్బులేవు

**హైదరాబాద్, ఫిబ్రవరి 05:** తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా కొనసాగిస్తుందని విమర్శించారు.



## స్వీయ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యత!
### - ముడిచమురు కొనుగోళ్లపై భారత్



**న్యూఢిల్లీ:** రష్యా చమురు కొనుగోళ్లను నిలిపి వేసేందుకు భారత్ అంగీకరించిందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. భారత్‌పై సుంకాలను తగ్గించామని సోషల్ మీడియాలో ప్రకటిస్తూ ఈ అంశాన్నీ వెల్లడి ంచారు. తమ మధ్య ట్రేడ్ డీల్ కుదిరి ందని ప్రకటించిన సందర్భంలో ఈ అంశాలనూ ప్రస్తావించారు. ఈ విషయమై భారత విదేశాంగ శాఖ తొలిసారిగా స్పందించింది. ఇంధన రంగంలో ప్రస్తుతం నెలకొన్న అంతర్జా తీయ పరిణామాల నేపథ్యంలో తాము 140 కోట్ల మంది దేశ ప్రజల ప్రయోజనాలకే'దేశ ఇంధన భద్రత, చమురు కొనుగోళ్లపై భారత ప్రభుత్వం ఇప్పటికే తన వైఖరిని పలుమార్లు బహిరంగంగా స్పష్టం చేసింది. 140 కోట్ల మంది భారత ప్రజల ఇంధన భద్రతను కాపా డటానికే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోంది.

## గత ప్రభుత్వాల కారణంగా భారత్ 6వ స్థానం నుంచి
# 11కు పడిపోయింది



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. స్వాతంత్ర్యం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకు ందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రిఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు.

## బీజేపీకి ప్రజల్లో పెద్దగా మద్దతు లేదని,
# అందుకే ఆ పార్టీ జీరో




**హైదరాబాద్ :** తెలంగాణలో బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రజల్లో పెద్దగా మద్దతు లేదని, అందుకే ఆ పార్టీని "జీరో"గా అభివర్ణించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్రానికి రావడంపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజా సమస్యలు పరిష్కరించడం కంటే మతవిద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ చేస్తున్న పని అని ఆరోపించారు. బీజేపీ నేతలు భక్తి, పూజల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, తాము కూడా ఆధ్యాత్మిక ఆచారాలను గౌరవిస్తామని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు చేయలేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చని నేతలు తెలంగాణలో పర్యటించడం సరైన విధానం కాదని అన్నారు. రాష్ట్ర పరిపాలనపై మాట్లాడుతూ, స్థానిక ఇన్‌ఛార్జ్ మంత్రులకు తాము పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని చెప్పారు. కొందరు ఎమ్మెల్యేలు చేసిన పొరపాట్లను సరిదిద్దాలని ఇప్పటికే సూచించామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు కూడా తమతో కలిసి పనిచేస్తున్నారని అన్నారు. అలాగే బీఆర్ఎస్‌కు చెందిన కొన్ని ఎమ్మెల్యేలు కూడా ప్రభుత్వంతో అసోసియేట్‌గా పనిచేస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్‌కు ఓటెయ్యండి



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 05:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. ం) సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్లా జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు.'కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్టడుక్కోవడానికి మాత్రమే బీజేపీ(దీజ్రీ) వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు.

# దేవుడితో పెట్టుకుంటే తీవ్ర పరిణామాలు

**అమరావతి :** తిరుమల లడ్డూ వ్యవహారంలో కల్తీ జరుగలేదని బుకాయి స్తున్న వైసీపీ నాయకులు దేవుడితో పెట్టుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని కూటమి నాయకులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్ ) బుధవారం సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ నాయకులపై విరుచుకుపడ్డారు. తిరుమల పవిత్రతను కాపడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. లడ్డూ విషయంలో సీబీఐ పంపిన నివేదిక ఆధారంగా ఏక సభ్య కమిషన్‌ను వేసి అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారాన్నిజోడిస్తామని పేర్కొన్నారు. తప్పు చేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని, బూతులు తిట్టినా భరించలా అంటూ ప్రశ్నించారు. ఈ విషయంలో దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తామని అన్నారు. వైసీపీ నాయకులకు దేవుడంటే లెక్కలేనితనమని, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదని వస్తే ప్రజలను అప్రమత్తం చేస్తారని అన్నారు. అంతకుముందు పలువురు మంత్రులతో కీలక భేటీ నిర్వహించారు. లడ్డూ తయారీలో మహాపాపం చేసి ఎదురుదాడి చేస్తుంటే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తిరుమలలో శ్రీవారి దర్శనానికి అన్యమతస్థులు డిక్లరేషన్‌పై సంతకం పెట్టిన తరువాతనే దర్శనానికి అనుమతి ఉంటుందని, వైఎస్ జగన్ డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలంటే ఎందుకు చేయరని ప్రశ్నించారు. అబ్దుల్ కలాం సంతకం పెట్టి దర్శనం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.



మల్కాజిగిరి

Volume : 1
Issue No : 4

శుక్రవారం,
ఫిబ్రవరి 06, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# కాంగ్రెస్ జెండా-పేదలకు అండ

- ఇందిరమ్మ రాజ్యంలోని పేదల బతుకులు బాగుపడతాయి..
- పదేళ్ల బిఆర్ఎస్ పల్లెల్లో చేసింది శూన్యం
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేస్తా
- అధికార పార్టీ అభ్యర్థులు ఉంటేనే అభివృది ధ సాధ్యం
- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక, నమస్తే భారత్:** దుబ్బాక పట్టణంలో 7, 8, ధర్మాజీపేట వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల బతుకులు బాగుపడతాయని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 7,8 ధర్మాజీపేట వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అని రంగాల్లో వెనుకబడిన దుబ్బాక ను అభివృద్ధి బాటలో తీసుకెళ్తారని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. పదేళ్ల కాలంలో దుబ్బాక ను అన్ని రంగాల్లో దోచుకున్నారే తప్ప ప్రజల కు అవసరమైన పనులు చేసిన సందర్భాలు లేవన్నారు. అందుకోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే దుబ్బాక ను అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తారని ఆయన ప్రజలకు హామీలు ఇచ్చారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు నమ్మి మోసపోకుండా చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి,కొత్త మహిపాల్ రెడ్డి,ఖ.భూపతి రెడ్డి, బాస మధు, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు...

# చేతు గుర్తుకే ఓటేద్దాం నాగరాజు ని గెలిపిద్దాం



**నమస్తే భరత్,,,5/2/2026/నారాయణపేట జిల్లా** ఒక వార్డ్ కౌన్సిలర్ కీ ఉండాల్సిన కనీస భాధ్యతలు 1.కుల మతలకు అతీతంగా అందరిని సమా ద్రుష్టి తో చూడడం. 2.వారి సమస్యలను తన ఇంటి సమస్యగా భావించి పరిష్కరించాలని ముందుకు రావడం. 3.వార్డ్ లో ఉన్న సమస్యలపై అవగాహనా కలిగి ఉండడం. 4.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరేలా కృషి చేయడం. 5.ఒక్కో వార్డ్ కీ సంవత్సరాని కీ ఎంత బడ్జెట్ కేటాయిస్తారు. అందులో కేంద్రం, రాష్ట్రం వాటా ఎంత అనేది తెలిసి ఉండడం. 6.ప్రతి మూడు నెలలకు జరిగే కౌన్సిల్ మీటింగ్ లో వార్డ్ సమస్యలపై గట్టిగ మాట్లాడి పరిష్కారించేలా కృషి చేయడం. 7.ఎవరికీ ప్రలోభాలకు తలోగ్గా కుండా సొంతశీగా నిర్ణయాలు( వార్డ్ అభివృద్ధికీ సంబందించిన )తీసుకోవడం. 8.అతి ముఖ్యమైన విషయం వార్డ్ ప్రజలకు నేనున్నానే భరోసా కల్పించడం మిస్కెన్ నాగరాజు గారు 2 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మక్తల్

# దుబ్బాక మీద కెసిఆర్ కున్న ప్రేమ రేవంత్ కు ఉంటుందా.,?

- నాడు పట్టణాభివృద్ధి లో వికాసం నేడు వికారం.. రేవంత్ హయాంలో తెలంగాణ అస్తవ్యస్తం.. దుబ్బాక లో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక, నమస్తే భారత్:**
మన దుబ్బాక మీద మన కెసిఆర్ కున్న ప్రేమ సీఎం రేవంత్ రెడ్డికి ఉంటుందా..? దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపు నిచ్చారు.. రేకుల కుంట ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి చెల్లాపూర్, మల్లాయిపల్లి లో దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ప్రచారంను నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కెసిఆర్ హయాంలోనే పట్టణ, పల్లె వికాసం జరిగిందని, రేవంత్ హయాంలో వికారంగా మారిందన్నారు.. గ్రామాలకు ట్రాక్టర్ లు, స్మశాన వాటికలు, డంప్ షెడ్ లు, నర్సరీలు, ఇంటింటికి తాగునీరు అందించడం జరిగిందన్నారు..లి కాంగ్రెస్ హయాంలో ట్రాక్టర్ లో డీజిల్ పోయలేని పరిస్థితి దాపురించిందన్నారు.. వ్యవసాయ నియోజకవర్గమైన దుబ్బాక లో మల్లన్న సాగర్ ప్రాజెక్టు తో పాటు కాలువలు నిర్మించుకొని నీళ్లు పారించుకోవడం జరిగిందన్నారు.. రెండేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉప కాలువలు కూడా నిర్మించడం లేదని ఆయన విమర్శించారు.సాధారణ ఎన్నికల్లో అలివికాని హామీలు ఇచ్చి అమలు చేయడంలో రేవంత్ సర్కార్. బొక్క బోర్లా పడిందన్నారు.. ప్రచారం కు వొచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళలకు 2500పింఛన్, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం, కెసిఆర్ కిట్, రైతు బంధు గురుంచి, 6గ్యారంటీ లపై 420 హామీలపై నిలదీయాలన్నారు. రేవంత్ రెడ్డి కి తెలంగాణ అభివృద్ధి మీద సోయి లేదని, కక్ష సాధింపు రాజకీయాలు చేస్తూ డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు..కెసిఆర్ కు దుబ్బాక అంటే అమితమైన ప్రేమ ఉందని, కెసిఆర్ తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. రెండేళ్ల తర్వాత మన ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసా ఇచ్చారు.. కారు గుర్తుకు ఓటేసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..

# యువ న్యాయవాది పై దాడికి నిరసనగా దుబ్బాక న్యాయవాదుల విధుల బహిష్కరణ



**దుబ్బాక, నమస్తే భారత్:** మొయినాబాద్ శివారులో కేతుపల్లి గ్రామంలో యువ న్యాయవాది స్వప్న పై దాడికి నిరసనగా నేడు సిద్దిపేట జిల్లా దుబ్బాక లో ఉన్న దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు, ఈ సందర్భంగా బార్ సెక్రెటరీ చిటుకుల అశోక్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని యువ న్యాయవాది స్వప్న పై జరిగిన దాడికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని మరోసారి న్యాయవాదులపై దాడులు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏ జి పి నాగరాజు రెడ్డి, పోగుల మహేష్,ప్రతాప్ రెడ్డి,వెంకటేశ్ గౌడ్, శ్రీనివాస్, జెడ ఉపేందర్,లింగం, శ్రీరాం రామకృష్ణ ప్రభు, ప్రవీణ్ కుమార్ న్యాయవాదులు పాల్గొన్నారుద

# అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో



**ఖానాపురం ఫిబ్రవరి5 (నమస్తే భారత్ ) :**
ఖానాపురం మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలోని ప్రైమరీ, హై స్కూల్, అంగన్ వాడీ సెంటర్ లను మండల అభివృద్ధి అధికారి డాక్టర్ వనపర్తి అద్వైత తనిఖీ చేశారు. అంగన్ వాడి సెంటర్ -1 లో రికార్డ్స్ సరిగ్గా మెయింటెన్ చేయడం లేదని ,విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు సెంటర్లలో రెండు నెలలుగా చిన్నారులకు అందవలసిన గ్రుడ్లు పంపిణీ చేయలేదని విచారణలో తెలిందని ఎంపీడీవో తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అంగన్ వాడీ టీచర్లపై ఐసీడీఎస్ సూపర్వైజర్ కు ,సిడిపిఓ కి ఎంపీడీవో తెలిపారు. అనంతరం ప్రైమరీ స్కూల్, హై స్కూల్ సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మిడ్ డే మీల్స్, కంప్యూటర్ సౌకర్యాలను సద్వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల రికార్డ్స్, కిచెన్ రూమ్ లను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇంటింటి ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ అభ్యర్థిజుట్ల సంగీత



**నమస్తే భరత్,,5/2/2026/నారాయణపేట జిల్లా** మక్తల్ మున్సిపాలిటీ10వ వార్డులోజుట్ల సంగీతజోరుగా సాగుతున్నఇంటింటి ప్రచారం,కారు గుర్తుకే ఓటేసిభారీ మెజారిటీతో గెలిపించాలనిఅన్నారు,ఈ కార్యక్రమంలో10వార్డు ,ఇంచార్జ్ సుతారి,రవికుమార్, సాగర్,గణేష్, హరీష్,వెంకటేష్,టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కార్మిక హక్కులను కాలరాసే'నాలుగు లేబర్ కోడ్‌లను'రద్దు చేయాలి

**నమస్తే భారత్:టేకులపల్లి:ఫిబ్రవరి 5**
నేడు టేకులపల్లిలో జరిగే జేఏసీ సదస్సును జయప్రదం చేయండి.ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ పిలుపు
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను తుంగలో తొక్కుతూ,కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా 'నాలుగు లేబర్ కోడ్‌లను' తీసుకువచ్చిందని ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ ధ్వజమెత్తారు.గురువారం టేకులపల్లిలో జరిగిన ఐఎఫ్టీయూ ఏరియా కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ఈ నెల 6వ తేదీన శుక్రవారం టేకులపల్లిలో నిర్వహించనున్న జేఏసీ సదస్సును కార్మికులందరూ వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 చట్టాల స్థానంలో తెచ్చిన 29 చట్టాలు వాటిని కుదించి మరల వీటి స్థానంలో 2019 లో కొత్తగా నాలుగు కార్మిక చట్టాలు తెచ్చింది ఈ నాలుగు కోడ్‌ల వల్ల కార్మిక వర్గానికి జరిగే నష్టాలను వివరించారు.వేతన కోడ్:కనీస వేతనంపై స్పష్టత లేకుండా చేసి,కార్మికుల శ్రమ దోపిడీకి దారి తీస్తుంది.
పారిశ్రామిక సంబంధాల కోడ్ 300 మంది లోపు కార్మికులున్న పరిశ్రమలను ఎప్పుడైనా మూసివేసేందుకు,కార్మికులను తొలగించేందుకు యజమానులకు స్వేచ్ఛనిస్తుంది.ఇది ఉద్యోగ భద్రతను పూర్తిగా దెబ్బతీస్తుంది.సామాజిక భద్రతా కోడ్: పీఎఫ్,ఈఎస్ఐ వంటి ప్రయోజనాలను నీరుగార్చి,కార్మికుల భవిష్యత్తును అంధకారం చేస్తుంది.వృత్తి భద్రత,ఆరోగ్య




కోడ్:ఎనిమిది గంటల పని దినాన్ని పన్నెండు గంటలకు పెంచే వెసులుబాటు కల్పిస్తూ కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తుంది.ప్రధాన డిమాండ్లు:కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి.నూతన వ్యవసాయ చట్టాలను,విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి.కార్మికులకు విజ్ఞప్తి:ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు సన్నాహక ంగా జరుగుతున్న ఈ జేఏసీ సదస్సులో సింగరేణి,గ్రామ పంచాయతీ,హమాలీ,మిషన్ భగీరథ, శ్రీఆశా,అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథక కార్మికులు మరియు అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసన గళాన్ని వినిపించాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు మూడ్ బిచ్చు,బోడ మంచ,కానుగుల వెంకన్న, గుగులోత్ రామారావు,మేకల వినోద్,కత్తుల ఎర్రయ్య, రత్నాచారి,బానోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి మద్దతుగా కొడుకు ప్రచారం



**నమస్తే భరత్,,5/2/2026/నారాయణపేట జిల్లా** మక్తల్ మున్సిపాలిటీ 01 వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కట్ట సురేష్ కుమార్ గుప్త గార్కి మద్దతుగా ఈ రోజు ఆయన తనయుడు కట్ట జయరాం గుప్త గారు తండ్రికి మద్దతుగా ప్రచారం లో పాల్గొన్నారు ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత కరెంట్ ,కొత్త రేషన్ కార్డులు ,ఎఎ రోడ్లు ఇవ్వడం లో కాంగ్రెస్ పార్టీ సఫలమైందని ఇంకా.మున్సిపాలిటీ లల్లో అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్క ఓటరు మక్తల్ 01 వార్డ్ ప్రజలు తన తండ్రికి ఓటు వేయాల్సింది గా కోరారు

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
శుక్రవారం,
ఫిబ్రవరి 06, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


## 4వా వార్డు లో ఇంటింటికి, సి పి ఐ( ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్



**నమస్తే భారత్:-మరిపెడ**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ అభ్యర్థి కామ్రేడ్ బాణాల శైలజ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని, సిపిఎం మండల కార్యదర్శి, గుండ గాని మధుసూదన్ పిలుపునిచ్చారు, ఇంటింటికి సిపిఎం అనే పేరుతో, కరపత్రాలు పంచుతూ, పోస్టర్లు బ్యాలెట్ పేపర్లతో, ప్రతి ఓటర్ ని కలిశారు, ఈ సందర్భంగా, అనేకమార్లు భారతీయ రాష్ట్ర సమితి ( బి ఆర్ఎస్ ) నూ మరియు కాంగ్రెస్ పార్టీలను, గెలిపించారని కానీ 79 సంవత్సరాల స్వతంత్ర కాలంలో, మున్సిపాలిటీలో అభివృద్ధి అంతంత మాత్రమేనని తెలియజేశారు, నిరంతరం ప్రజల కోసం, సమస్యలను వెలికి తీసి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాడే, ఎర్రజెండానూ ఈ వార్డులో, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, 4వా వార్డులో సిసి రోడ్లు,సైడ్ కాలువలు, అనేక వీధులలో వీధిలైట్లు కూడా కరెక్ట్ గా లేవని విమర్శించారు కామ్రేడ్ శైలజని గెలిపించినట్లయితే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కామ్రేడ్ దొంతు మమత, అధ్యక్షురాలు కుక్క శ్రీదేవి, ఎల్లమ్మ, సుశీల, మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, కేవీపీస్ మండల కార్యదర్శి బాణాల ఎల్లయ్య, తాడూరి వీరేంకులు, మహమ్మద్ ఇమామ్ సాబ్, పాల్గొన్నారు

## భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో సీఎం కప్ లో భాగంగా 10వ తారీఖున జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు

**- జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి**



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** గ్రామీణ స్థాయి క్రీడాకారుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన సీఎం కప్ లో భాగంగా ఈ నెల 10వ తారీఖున భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో ఎంపిక చేసుకున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అందరూ కూడా ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని, ఎంపిక పోటీల్లో సెలెక్ట్ అయి, స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎక్కువ పతకాలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కలదు. మరిన్ని వివరములకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి నెంబర్ 9966 588 688, 9642 120 130 లను సంప్రదించాలని తెలియజేశారు.

## 10,వార్డులోఇంటింటిప్రచారంలో,కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి,కర్రెమ్ చెన్నమ్మ,,నీలప్ప



**నమస్తే భారత్,,,5/2/2026/నారాయణపేట జిల్లా**
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం... కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 10వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కర్రెమ్ చెన్నమ్మ,/శీ జి.నీలప్ప గారు ప్రచారం జోరు గా కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృధి కార్యక్రమాలు గురించి ఇంటింటి ప్రచారంలో ప్రజలకు తెలియజేయడం రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలుపరిచిన పథకాలను. రోడ్లు. డ్రైనేజీలు. వీధి లైట్స్. ఇందిరమ్మ ఇంట్లో.వివిధ కాలనీ సమస్యలను తెలుసుకుని పరిష్కరించినందుకు ముందు ఉంటాననీ తెలియజేయుచున్నారు మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి గెలిపించాల్సిందిగా మనవి ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

## 9,వార్డులోఇంటింటి ప్రచారంలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**నమస్తే భరత్,,,,5/2/2026/నారాయణపేట జిల్లామక్తల్**
మున్సిపల్ ఎన్నికల్లో సందర్భంగా మఖ్తల్ పట్టణంలోని 9వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మంజుల శివా రెడ్డి గారికి మద్దతుగా ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి మంజుల ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న మఖ్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ గారు,ఎన్నికల ఇన్చార్జి బాలరాజ్ యాదవ్,మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప,,బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్త,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా గౌడ్,మాజీ కౌన్సిలర్, పాల్గొన్నారు

# పశుపోషణతో రైతులకు అదనపు అదాయం

**పశు వైద్యాధికారి డా.శ్రీలక్ష్మీ**

**ఖానాపురం ఫిబ్రవరి5 ( నమస్తే భారత్ ) :** పంటల సాగుతో పాటు పశుపోషణతో రైతులకు అదనపు అదాయం లభిస్తుందని జిల్లా పశువైద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ,ఖానాపురం పశు వైద్యాధికారి డా.శ్రీలక్ష్మీ అన్నారు. ఖానాపురం మండలం ధర్మరావుపేటలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ అద్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరం నిర్వహించారు. ఈసందర్భంఅగాపశు వైద్యాధికారి డా. శ్రీలక్ష్మీ మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించాలన్నారు. దాంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా



నివారించవచ్చునని తెలిపారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుందన్నారు. రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న , గోపాలమిత్ర సూపర్వైజర్ యండి జహంగీర్, గోపాల మిత్రులు సిహెచ్ .లక్ష్మి నారాయణ ,కె. నరసింహ చారి ,ఎండీ.మాజిద్ , సాగర్ గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు

# ప్రజలకు జవాబుదారీగా ఉండాలి: ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు

**- సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా అవగాహన సదస్సులు.**
**- టేకులపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీలో కీలక ఆదేశాలు.**

**నమస్తే భారత్ :టేకులపల్లి,ఫిబ్రవరి 5**
"పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించడమే పోలీసుల ప్రాథమిక విధి" అని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు పేర్కొన్నారు. గురువారం ఆయన టేకులపల్లి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను,లాకప్ రూమ్ను మరియు పరిసరాలను నిశితంగా పరిశీలించారు. ప్రజల చెంతకే పోలీస్ సేవలు అనంతరం సిబ్బందితో జరిగిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ..డయల్ 100 కాల్ రాగానే స్పందించే వేగంలో మార్పు రావాలని,బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోలింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ అసాంఘిక శక్తులపై నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించే పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో గౌరవం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు.
సైబర్ మాయగాళ్లపై యుద్ధం ప్రస్తుతం సమాజంలో పెను సవాలుగా మారిన సైబర్ నేరాల గురించి డిఎస్పి ప్రత్యేకంగా ప్రస్తావించారు.సామాన్యులు తమ కష్టార్జితాన్ని సైబర్ నేరగాళ్ల చేతుల్లో పెట్టకుండా గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.అపరిచిత లింకులు,ఓటీపీల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి అని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలే ప్రాధాన్యం:స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని,పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు.వర్టికల్స్ వారీగా సిబ్బంది పని



తీరును సమీక్షించిన ఆయన,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే సమయంలో సిబ్బంది ఎదుర్కొంటున్న వ్యక్తిగత,వృత్తిపరమైన సమస్యలను అడిగి తెలుసుకుని,వాటి పరిష్కారానికి సానుకూల ంగా స్పందించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ,ఎస్సై రాజేందర్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌన్సిలర్ గా గెలిపిస్తే ఆడపడుచు వివాహానికి రూ.25016 నజరానా

**సుల్తానాబాద్** మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఆడపడుచు వివాహానికి రూ.25016 నగదు అందజేస్తానని అవార్డు ఏఐఎఫ్బి అభ్యర్థి గొట్టం మహేష్ వెల్లడించారు. గురువారం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి అందుకు సంబంధించిన బాండ్ పేపర్ను విడుదల చేశారు. తాను 9వ వార్డు కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత ఆడపడుచు పెళ్లికి మేనమామ కట్నంగా రూ.25016 అందజేయడంతోపాటు ఆడబిడ్డ ప్రసవిస్తే రూ.10016, మగ బిడ్డ ప్రసవిస్తే రూ.5016 అందజేస్తామన్నారు. ఒకవేళ మాట తప్పితే తక్షణమే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని బాండ్ పేపర్లో వెల్లడించారు. మరో ఐదు రోజులపాటు కొనసాగనున్న ప్రచారంలో బాండ్ పేపర్ తోనే ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తానని సదరు అభ్యర్థి మహేశ్వర్ వెల్లడించారు.



# తొర్రూరు మున్సిపాలిటీ 16వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించిన

**- పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి**

**నమస్తే భారత్:-తొర్రూరు**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జాటోత్ భద్రు నాయక్ గెలుపు కోసం పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తైన చేడు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. 16వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే అధికార పార్టీకి ఓటు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భద్రు నాయక్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకుడని వారు అన్నారు.16వ వార్డులో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఎమ్మెల్యేగా తాను అన్ని విధాలుగా



సహాయ సహకారాలు అందిస్తానని యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 16వ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# అవినీతి పార్టీ బీఆర్ఎస్ కేసీఆర్ బిడ్డనే స్వయంగా చెబుతున్నది



**మెదక్:** బీఆర్ఎస్ అవినీతి పార్టీ అని కేసీఆర్ బిడ్డ కవితనే చెబుతున్నదని కార్మికశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి వివేక్‌వెంకటస్వామివిమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ పేరిట రూ.65 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మెదక్, రామాయంపేట, నర్సాపూర్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్ర రూ. 8లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన రుద్దారని, వడ్డీలకే ప్రతీ నెల రూ. 5వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు.ప్రజలకు ఏమీ చేయకపోయినా వారి పార్టీకి మాత్రం రూ. వేయి కోట్ల డిపాజిట్లు సేకరించారని, బీఆర్ఎస్ నేతలు కూడా ఒక్కొక్కరు రూ. వందల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్ చుట్టూ 20వేల ఎకరాల భూమిని ఆక్రమించారని విమర్శించారు. కేసీఆర్ ప్రజాధనాన్ని మూడు నియోజకవర్గాల్లోనే ఖర్చు చేశారని, కానీ తాము మాత్రం రాష్ట్రమంతటా సమానంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పదేళ్లుగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని ప్రజలను బీఆర్ఎస్ పార్టీ మభ్య పెట్టిందని, తాము అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏడుపాయలకు సీఎం రాలేదని.. తాము మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తీసుకొచ్చి రూ. 35 కోట్లు నిధులు మంజూరు చేయించామని చెప్పారు. మెదక్ సీఎ?సఐ చర్చికి సీఎంను తీసుకొచ్చి రూ. 29.30 కోట్లు ఇప్పించామని గుర్తుచేశారు. రోహిత్‌రావు ఎమ్మెల్యేగా గెలిచాక ఇప్పటి వరకు రూ.2వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్




**హైదరాబాద్, ఫిబ్రవరి5 :** తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. 15వ ఆర్థిక సంఘం(నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి.. కేంద్ర ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరపడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు కొత్త ఊపిరి పోయనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడం, నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పంచాయతీల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఎన్నికైన ప్రజాప్రతినిధులు(సర్పంచ్‌లు) ఉంటేనే ఈ నిధులను నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేస్తారు. ఇటీవల ఎన్నికలు ముగియడంతో ఈ ప్రక్రియ పూర్తయింది. పంచాయతీలకు అందిన ఈ నిధులను ప్రధానంగా మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా అవసరాల కోసం రాష్ట్ర సర్కార్ ఖర్చు చేయనుంది.

# ఫర్టిలైజర్ యాప్‌లో యూరియా ఇలా బుక్ చేసుకోండి



**హైదరాబాద్:** ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే రైతులకు ప్రధానంగా వచ్చేది యూరియా సమస్య. గత కొన్ని సంవత్సరాలుగా యూరియా కోసం రైతులు పడిన అవస్థలు వర్ణనాతీతం. తెల్లవారుజామునే దుకాణాల వద్ద బారులు తీరడం, గంటల తరబడి ఎదురు చూడటం, చివరకు యూరియా దొరకక నిరాశగా ఇంటికి తిరిగి వెళ్లడం వంటి పరిస్థితులు రైతులను తీవ్రంగా వేధించాయి. ఈ నేపథ్యంలో ఈసారి అలాంటి సమస్యలు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు సులభంగా యూరియా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో 'ఫర్టిలైజర్ యాప్'ను ప్రవేశపెట్టింది.ఎక్కడ ఉన్నా యూరియా బుకింగ్ సౌకర్యం : ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఎక్కడ ఉన్నా సరే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. గ్రామాల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న రైతులు కూడా తమ మొబైల్ ఫోన్ ద్వారానే బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. స్మార్ట్‌ఫోన్ లేని రైతుల కోసం సాధారణ ఫోన్‌కు వచ్చే ఎస్ఎంఎస్ విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనివల్ల ప్రతి రైతుకూ సమాన అవకాశం లభిస్తోంది.రిజిస్ట్రేషన్ విధానం చాలా సులువు : యాప్‌ను ఓపెన్ చేసిన తర్వాత రైతులు తమ వివరాలతో లాగిన్ కావాలి. భూమి ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నంబర్‌ను, భూమిలేని లేదా కౌలు రైతులు ఆధార్ నంబర్‌ను ఉపయోగించి నమోదు చేసుకోవచ్చు. వివరాలు నమోదు చేసిన వెంటనే రైతు చరవాణికి ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చు. ఈ ప్రక్రియ చాలా సులభంగా ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన అవసరం లేదుభూమి ఉన్న జిల్లాలోనే బుకింగ్ తప్పనిసరి : ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే రైతులు తప్పనిసరిగా తమ సాగు భూమి ఉన్న జిల్లా నుంచే బుకింగ్ చేయాలి. ఒకసారి యూరియా తీసుకున్న రైతుకు మరోసారి బుకింగ్ చేసుకునే అవకాశం 15 రోజులు తర్వాతే లభిస్తుంది. బుక్ చేసుకున్న తర్వాత 48 గంటల్లోపు యూరియా బస్తాలను తీసుకోవాలి. నిర్ణీత సమయంలో తీసుకోకపోతే ఆ రైతు పేరు జాబితా నుంచి తొలగించబడుతుంది. అప్పుడు మళ్లీ కొత్తగా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.మొబైల్ నంబర్ మారితే ఏఈఓల సహాయం : కొంతమంది రైతులు ఫోన్ నంబర్ మారిన సందర్భాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అలాంటి వారు తమ కొత్త మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈఓలు) వద్దకు వెళ్లి వివరాలు మార్చుకోవాలి. గ్రామాల్లో ఏఈఓలు ఇంటింటికి వెళ్లి రైతులకు ఫర్టిలైజర్ యాప్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు టెక్నాలజీని సులభంగా ఉపయోగించగలుగుతున్నారు.

# హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం ఉమెన్స్ హాస్టల్లో చెలరేగిన మంటలు



**హైదరాబాద్, ఫిబ్రవరి5 :** ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.షార్ట్ సర్క్యూట్ వల్ల.?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్ ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.రంగంలోకి అగ్నిమాపక, హైడ్రా సిబ్బంది. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా( బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తులో ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.

# గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఊరట - సింగిల్ జడ్జి తీర్పు రద్దు




**హైదరాబాద్,** గ్రూప్-1 కొలువులకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. నియా మకాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం రద్దు చేసింది. గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పును వెలువరించారు. మెయిన్స్ జవాబు పత్రాలు పునర్‌మూల్యాంకనం చేయాలని గత ంలో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ), ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. గ్రూప్-1 ఉద్యోగా లకు ఎంపికైన 562 మందికి ఇప్పటికే ప్రభు త్వం నియామక పత్రాలను అందజేసింది.ఇవీ కేసు పూర్వపరాలు : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) 2024 ఫిబ్రవరిలో గ్రూప్-1లో 563 పోస్టుల భర్తీకి నోటిఫికేష న్‌ను జారీ చేసింది. 2024 అక్టోబరు 21వ తేదీ నుంచి 27 వరకు ప్రధాన పరీక్షలు(మెయిన్స్) జరిగాయి. మార్చి 30న ప్రధాన పరీక్షలో అన్ని పేపర్లకు హాజరైన 21,085 మంది అభ్యర్థుల మార్కులను టీజీపీఎస్సీ ప్రకటించింది. అర్హత పరీక్ష ఇంగ్లీష్‌తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది.అయితే టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, ఎగ్జామ్ సెంటర్ల కేటాయి ంపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగి ందంటూ పలువురు అభ్యర్థులు కొద్ది రోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ చేపట్టి తీర్పును వెలువరించారు. ఆన్సర్ పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివ ల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిం దని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు హైకో ర్టులో వాదనలు వినిపించారు. సబ్జెక్ట్ నిపుణు లతోనే జవాబు పత్రాల ముల్యాంకనం జరిగిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరఫు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు.

# అడ్వకేట్ స్వప్న హత్య కేసులో కీలక పురోగతి వెలుగులోకి సంచలన విషయాలు



**చేవెళ్ల, ఫిబ్రవరి5 :** చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది గోటికె స్వప్న హత్య కేసును పోలీసులు ఛేదించారు. అత్యంత పాశవికంగా జరిగిన ఈ హత్యకు సొంత అన్నయ్యే సూత్రధారి అని తేలడం స్థానికంగా కలకలం రేపింది. ఆస్తి కోసం తోడబుట్టిన బంధాన్ని మర్చిపోయి చేసిన ఈ హత్య మొయినాబాద్ ప్రాంతంలో సంచలనంగా మారింది. పోలీసులు.. నిందితులను రిమాం డ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ వెల్లడించారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వీరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని డీసీపీ యోగేశ్ తెలిపారు. ఇది పూర్తిగా ప్లాన్ చేసి చేసిన హత్య అని.. భూ వివాదమే ఈ హత్యకు ప్రధాన కారణమని ఆయన వెల్లడించారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, అన్ని ఆధారాలు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పోలీసుల విచారణలో సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై ఉన్న వివాదమే ఈ హత్యకు కారణమని తేలిందని అన్నారు. భూమి సర్వే విషయంలో స్వప్న, రాజు మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్నాయని చేవెళ్ల డీసీపీ తెలిపారు. ఆ భూమిని తన పేరిట మార్చుకోవాలని లేదా సొంతం చేసుకోవాలని స్వప్న సోదరుడు రాజు పథకం వేశాడు. ఈ క్రమంలో చెల్లెలు అడ్డుగా ఉందని భావించి ఆమెను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు.

# నాలుగు వారాల్లో టీజీ డీజీపీ నియామకం పూర్తిచేయండి.యూపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆర్డర్



**హైదరాబాద్ :** నాలుగు వారాల్లోగా తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ నియామకం పూర్తిచేయాలని యుపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. డీజీపీ నియామకానికి యూపీఎస్సీ అత్యవసరంగా సిఫార్సులు చేయాల్సిందేనని ఆదేశించింది. అర్హత కలిగిన అధికారుల జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లో వారి పరస్పర ప్రతిభ (ఇంటర్-సే మెరిట్) ఆధారంగా ఎంపిక జరగాలని పేర్కొంది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి యూపీఎస్సీకి అదనంగా నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు తెలిపింది.తెలంగాణ ఒక్కటే కాదని, ప్రకాష్ సింగ్ తీర్పును పట్టించుకోకుండా డీజీపీ నియామకానికి ప్రతిపాదనలు పంపని రాష్ట్రాలు మరికొన్ని ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది. రెగ్యులర్ డీజీపీ స్థానంలో యాక్టింగ్ లేదా అడ్హాక్ డీజీపీలను నియమించే విధానం పెరిగిందని, దాంతో ఆలస్యంవల్ల అర్హత కలిగిన సీనియర్ అధికారులకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడింది. డీజీపీ నియామకానికి సంబంధించి రాష్ట్రాలు సమయానికి ప్రతిపాదనలు పంపేలా వారికి లేఖ రాసేందుకు యూపీఎస్సీకి అధికారం ఇస్తున్నామని తెలిపిందిరాష్ట్రాలు స్పందించకపోతే ప్రకాష్ సింగ్ కేసులో యూపీఎస్సీ దరఖాస్తు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అవసరమైతే సంబంధిత రాష్ట్రాలపై బాధ్యత, జవాబుదారీతనంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కొంత మేరకు సవరించింది.

# దార నర్సమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినా

## మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్
## మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీ గుడిపుడి నవీన్



**నమస్తే భారత్:-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో.అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందిన.. దార నర్సమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన.డోర్నకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీ గుడిపుడి నవీన్ రావు పట్టణ అధ్యక్షులు ఉప్పుల నాగేశ్వరరావు అయూబ్ పాష పేపర్ శీను, తదితరులు పాల్గొన్నారు

# పుట్టు అజ్ఞానులకు జ్ఞానం పెరగదు రేవంత్‌రెడ్డే ఎగ్జాంపుల్




**హైదరాబాద్ :** పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడు తున్నాడని విమర్శించారు.రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వల్లెవేస్తున్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోప ణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో దీ=ూ కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శిం చారు.'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయింద్రు. మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్లను నమ్మినందుకు నట్టేట ముంచింద్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న దీ=ూ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం' అని ధీమా వ్యక్తంచేశారు.

## కాంగ్రెస్‌కు 'అనంత' కంచుకోట

- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




**అనంతపురం:** కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల( అన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె సోమవారం నుంచి బుధవారం వరకూ ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో షర్మిలను బుధవారం ఘనంగా సన్మానించారు.తన యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసు సీబీఐ తుది దర్యాప్తు పూర్తి సుప్రీంకోర్టులో విచారణ



**ఢిల్లీ, ఫిబ్రవరి5 :** రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు( దర్యాప్తులో సుప్రీంకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు సర్వోన్నత న్యాయస్థానంలో గురువారం విచారణకు రాగా.. దర్యాప్తు పూర్తైందని సీబీఐ బృందం.. సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. అయితే ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కొన్ని సాంకేతిక అంశాలపై తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీబీఐ అధికారులు ధర్మాసనానికి వివరించారు. ఈ కేసును విచారించిన ధర్మాసనం.. దర్యాప్తు సంస్థకు కొన్ని కీలక సూచనలు చేసింది. ఒకవేళ ఈ కేసులో ఇంకా ఎవరినైనా కొత్తగా విచారించాల్సిన అవసరముంటే.. కచ్చితంగా ముందస్తు అనుమతి పొందాలని ఆదేశించింది. దర్యాప్తు ప్రక్రియలో జాప్యం లేకుండా నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించింది.సునీతారెడ్డి విన్నపం.ఈ కేసు విచారణ సమయంలో వివేకా కుమార్తె సునీతారెడ్డి తరఫు న్యాయవాది ఒక విన్నపం చేశారు. సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా ఈ కేసులో వాదనలు వినిపిస్తారని, ఆయన వచ్చేంత వరకూ విచారణను కాసేపు ఆపాలని కోరారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. విచారణను మరికాసేపటికి వాయిదా వేసింది. కాసేపట్లో ప్రారంభం కాబోయే విచారణలో లూథ్రా దర్యాప్తులో ఉన్న లోపాలు లేదా తదుపరి విచారణ అవశ్యకతపై పాయింట్లు లేవనెత్తే అవకాశం ఉంది.

## ఆలయాల్లో రద్దీని నియంత్రించండి



**అమరావతి, ఫిబ్రవరి 4 :** మహాశివరాత్రి, కార్తీకమాసంతోపాటు ఇతర పర్వ, పవిత్ర దినాల్లో దేవాలయాల్లో భక్తుల రద్దీ నియంత్రణపై దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. వీటిని బుధవారం రాష్ట్రంలోని ఆలయాల ఈవోలకు పంపించారు. కార్తీక మాసం, ఆదివారం, సోమవారం, పౌర్ణమి, ఏకాదశి వంటి పర్వదినాల్లో భక్తుల రద్దీ అధి కంగా , ఈ రద్దీ నియంత్రణతోపాటు త్వరగాదర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

## వైసీపీ అధికారంలోకి వస్తే మీ పరిస్థితి ఏంటో ఊహించుకోండి

**గుంటూరు :** ఏపీ సీఎం చంద్రబాబు రెడ్ బుక్‌తో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడి తప్పి, జంగిల్ రాజ్‌లా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని హెచ్చరించారు.ఇటీవల గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ మూకల దాడి, అంబటి రాంబాబు అరెస్టు వ్యవహారం తరువాత బుధవారం అంబటి కుటుంబాన్ని జగన్ పరామర్శించి



ఓదార్చారు.ఈ సందర్భంగా ధ్వంసమైన ఇంటి వస్తువులను, కార్లను పరిశీలించారు. అనంతరం అంబటి గారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్యపడొద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారుకేంద్రానికి సంబంధించిన ఎన్‌డీడీబీ , ఎన్‌డీఆర్ఐ ల్యాబ్‌లే తిరుమల లడ్డూ నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని రిపోర్టులు ఇచ్చాక కూడా మళ్లీ అవే అబద్ధాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. లడ్డూ పై తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని, బాబుకు దేవుడంటే భక్తి, భయం రెండూ లేవని వ్యాఖ్యనించారు. అంబటిపై దాడిలో పోలీసుల కుట్ర కూడా దాగి ఉందని ఆరోపించారు.

## సిట్ రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది: పవన్

**అమరావతి, ఫిబ్రవరి5 :** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశంపై చాల ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. చీణదీ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు.వైసీపీ హయాంలో హిందూ మతంపై దాడులు.గురువారం.. అమరావతి సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడిన పవన్.. ఐదేళ్లు తామే అధికారులంలో ఉంటామని.. రాజకీయలబ్ధి కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. వైసీపీ.. భగవంతుడిపై పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని గుర్తుచేశారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు.మతాల ప్రస్తావన లేదు.నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని




పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయిననూ.. అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమె త్తారు.భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి.కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే వాస్తవాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు: సీఎం

**అమరావతి, ఫిబ్రవరి 05:** తిరుమల లడ్డూ తయారీలో నకిలీ నెయ్యి వినియోగం వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ఏకసభ్య కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. గురువారం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ వ్యవహారంలో తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు చేసి తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు.వైసీపీ పాలనలో ఐదేళ్లు తిరుమలకు భక్తులు రావాలంటే అనుమానించే పరిస్థితి ఏర్పడిందన్నారు. తనతోనే కాదు.. దేవుడితో సైతం వైసీపీ వాళ్లు పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్తుడు కావొచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ చార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అంటూ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి



ఒక్కరూ చర్చించాలన్నారు.తమపై ఎదురుదాడి చేస్తారా?.. మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు? అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా? అంటూ వైసీపీ అగ్రనేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తప్పుపట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వరస్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు.తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారంటూ సీఎం చంద్రబాబు మండిపడ్డారు.ఇక తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడు కొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్టకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు.మరోవైపు 2022లో జఖీ=× రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలని తొక్కి పెట్టారని చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డవలప్‌మెంట్ బోర్డు (చీణదీ)కి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్ని క్షమాపణ చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు.

## టీటీడీ నెయ్యి టెండర్‌లో అక్రమాలు పయ్యావుల షాకింగ్ కామెంట్స్

**అమరావతి, ఫిబ్రవరి5 (ఆంధ్రజ్యోతి):** శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా చీణదీకి శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. చీణదీ రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. ూ వ్యాల్యూలో తేడాతో కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు.సీఎఫ్టీఆర్ఐ మరో నివేదిక.నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు



అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరాయ్ దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్ల కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు..చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారు' అని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగి ఆస్తులపై ఏసీబీ రైడ్స్ ఇరు తెలుగు రాష్ట్రాల్లో సోదాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి5 :** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో విశాఖలో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి కె.శ్రీనివాసరావు నివాసాల్లో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులు గురువారం విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సోదాలు విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా ప్రాంతాలతో పాటూ హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి ప్రాంతంలో ఒకేసారి కొనసాగుతున్నాయి.ఏక కాలంలో సోదాలు.ముందస్తు సమాచారం ఆధారంగా ఏసీబీ అధికారులు ఈరోజు ఉదయం నుంచి ఒకేసారి పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. విశాఖపట్నం, మధురవాడ, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా సహా హైదరాబాద్ శివారులోని శేరిలింగంపల్లి ప్రాంతాల్లో శ్రీనివాసరావుకు చెందిన ఇళ్లు, బంధువుల నివాసాలు, అనుబంధ ఆస్తులపై సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం.ఆస్తులపై అనుమానాలు.పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన సమయంలో




శ్రీనివాసరావు ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీకి ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయనపై కేసు నమోదు చేసి సోదాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రాథమికంగా స్థిరాస్తులు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం, నగదు, విలువైన పత్రాలు వంటి అంశాలపై అధికా రులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.హైదరాబాద్ శేరిలింగంపల్లిలో సోదాలు.శ్రీనివాసరావుకు హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి ప్రాంతంలోనూ నివాస భవనం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ మేరకు సోదాలు నిర్వహించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, పెట్టుబడుల వివరాలను సేకరిస్తున్నారు. సోదాలు పూర్తైన తర్వాత.. ఆయన ఆస్తి వివరాలపై అధికారిక ప్రకటన విడుదల చేయడం సహా తదుపరి చర్యలు చేపట్టే అవకాశముంది. ఏసీబీ సోదాలతో విశాఖ, మధురవాడ ప్రాంతాల్లో స్థానికంగా ఉత్కంఠ నెలకొంది. పంచాయతీరాజ్ శాఖకు చెందిన విశ్రాంత ఉద్యోగిపై ఇంత పెద్ద స్థాయిలో సోదాలు జరగడంపై చర్చనీయాంశంగా మారింది

## ఏపీ హైకోర్టును ఆశ్రయించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

**అమరావతి:** మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలన కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అంబటి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది.రాజకీయ కక్షసాధింపులో భాగంగా తనపై ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసులు నమోదు చేశారని ర్ణంబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసుల్లో ట్రయల్ కోర్టు తనకు రిమాండ్ విధించడాన్ని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనపై ఉన్న కేసులను కొట్టివేసి, ఊరట కల్పించాలని కోరారు.





# బీజాపుర్‌లో మరో ఎన్‌కౌంటర్- మావోయిస్టు కీలక నేత ఉదమ్ సింగ్ హతం



ఛత్తీస్‌గఢ్ :ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లా అటవీప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య కాల్పులు జరిగాయి. ఆ ఘటనలో మావోయిస్టు కీలక నేత ఉదమ్ సింగ్ మృతి చెందాడు. ఘటనాస్థలి నుంచి మృతదేహంతో పాటు ఏకే-47 రైఫిల్‌ను స్వాధీం చేసుకున్నట్లు భద్రతా దళాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టుల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నాయి.జిల్లాలోని దక్షిణ అటవీ ప్రాంతంలో సాయుధ మావో యిస్టుల ఉన్నట్లు భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో జిల్లా పోలీసు, డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్), కేంద్ర భద్రతా బలగాల సంయుక్తంగా సెర్చ్ ఆపేరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం 7:30 గంటల సమయంలో అప్పటికే మాటువేసి ఉన్న మావోయిస్టులు, బలగాలపై కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో మావోయిస్టు కీలక నేత ఉదమ్ సింగ్ మృతి చెందాడు.ఏకే-47 స్వాధీనం ఘటనాస్థలం నుంచి మావోయిస్టు మృతదేహంతో పాటు, ఒక ఏకే-47 ఆటోమేటిక్ రైఫిల్ స్వాధీనం చేసుకున్నట్లు బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ తెలిపారు. అయితే ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్?పీ తెలిపారు. ఇంకా మరికొంత మంది మావోయిస్టులు సమీపంలోనే దాక్కుని ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టి సమగ్ర కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. అప్పుడప్పుడు ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో భద్రత పెంచారు. గ్రామస్థులు అటవీ ప్రాంతంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు. పుకార్లు నమ్మవద్దని, భద్రతా బలగాలకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఝార్ఖండ్ ఎన్‌కౌంటర్‌లో 15 మంది మృతిఇక గత నెలలో ఝార్ఖండ్‌లో సారండా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 15 మంది మావోలు మృతి చెందారు. ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు పతిరామ్ మాంఝీ మరణించారు. కాగా, పతిరామ్ మాంఝీపై రూ.5 కోట్లు రివార్డు ఉంది. సారండా అటవీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్, భద్రతా దళాలు కలిసి మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో మావోలు కాల్పులు జరిపారు. వెంటనే ప్రతిస్పందించిన భద్రతా బలగాలు మావోలపై భీకర కాల్పులతో విరుచుకుపడ్డారుఈ ఏడాదిలో 23మంది హతంఛత్తీసగ్‌ఢ్‌లో ఈ ఏడాదిలో ఇప్పటివరకు జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కనీసం 23 మంది మావోయిస్టులు హతమయ్యారు. జనవరి 3న సుక్మా, బీజాపుర్‌లో జరిగిన రెండు ఎన్‌కౌం టర్లలో 14 మంది హతమయ్యారు. బీజాపుర్‌లో జనవరి 17న ఆరుగురు, జనవరి 29న మరో ఇద్దరు మావో యిస్టులు మృతి చెందారుదాదాపు 256 మంది మావోలు మృతి!గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మధ్య బస్తర్ డివిజన్‌లోని వివిధ జిల్లాల జరిగిన ఎన్?కౌంటర్లలో దాదాపు 285 మంది మావోలు మృతి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు 665 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏకే 47, ఎల్ఎంజీ, ఐఎన్ఎస్ఏఎస్, ఎస్ఎలఆర్ వంటి ఆటోమెటిక్ ఆయుధాలు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 303 భర్మార్లు, బీజీఎల్ లాంచర్లు, సింగిల్ షాట్ రైఫిల్స్, కార్బైన్‌లతో సహా వివిధ రకాల ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. అయితే వీటిలో కొన్నింటిని ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని అడవి ప్రాంతం నుంచి పునరావాసం పొందిన మావోయిస్టుల నుంచి తీసుకున్నారు.ఇదిలా ఉండగా 2026 మార్చి 31 నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తా మని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇదివరకే ప్రకటించారు. ఆపరేషన్ కగార్, మావోల ఏరివేతే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. మావోయిస్టులతో ప్రభుత్వం ఇక ఎటువంటి చర్చలు జరపదని, ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని పేర్కొన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు తప్పకుండా అందిస్తామని, జనజీవన స్రవంతిలో కలిసిన వారికి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఖర్గే, నడ్డా మధ్య వాగ్వాదం రాజ్యసభలో హోరాహోరీ



ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రి జేపీ నడ్డా మధ్య పార్లమెంటరీ విధానంపై రాజ్యసభలో తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేయాల్సిన ప్రసంగం ఆగిపోయిన సంగతి తెలిసిందే. గురువారం రాజ్యసభలో కూడా అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. పార్లమెంటులో జాతీయ ప్రయోజన అంశాల గురించి మాట్లాడటంపై ఆంక్షలు విధిస్తున్నారని ఖర్గే ఆరోపించడంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా అభ్యంతరం వ్యక్తం చేశారు 'పార్లమెంట్ అంటే లోక్ సభ, రాజ్యసభ రెండూ ఉంటాయి. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు దేశ ప్రయోజనాల గురించి మాట్లాడాలనుకున్నారు. కానీ అలా చేయడానికి ప్రభుత్వం అనుమతించలేదు. మీరు సభను ఇలా ఎలా నడపగలరు' అని ఖర్గే ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు జేపీ నడ్డా స్పందిస్తూ.. 'లోక్‌సభ కార్యకలాపాలను రాజ్యసభలో చర్చించలేము. నా గౌరవనీయ సహోద్యోగి ఈ విషయాన్ని తెలుసుకోవాలి' అని సమాధానం ఇచ్చారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దేనిపైనా చర్చ నిర్వహించడానికైనా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని నడ్డా అన్నారు 'లోక్‌సభలో ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి ప్రధాని మోదీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు (. కానీ ప్రతిపక్షం సభా కార్యకలాపాలను ముందుకు సాగనివ్వడం లేదు. ప్రతిపక్షాలు అడిగినట్లుగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాలపై ఒక ప్రకటన చేశార'ని జేపీ నడ్డా గుర్తు చేశారు. తీవ్ర వాగ్వాదం తర్వాత, ప్రతిపక్ష ఎంపీలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు.

# ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానానికి ఆమోదం - మోదీపై దాడికి ప్లాన్!- స్పీకర్ క్లారిటీ



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ ఆసక్తికర సంఘటన జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి లోక్‌సభ గురువారం ఆమోదించింది. సాధారంగా ఈ తీర్మానంపై ప్రధాని ముగింపు ఉపన్యాసం ఇస్తారు. కానీ, ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే ఆ తీర్మానాన్ని ఆమోదించడం గమనార్హం. ప్రధాని ప్రసంగం లేకుండా ఈ తీర్మానం ఆమోదించడం 2004 తర్వాత ఇదే మొదటిసారి.లోక్‌సభలో ప్రధాని మోదీపై దాడి చేయడానికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లాన్ చేసారని లోక్?సభ వర్గాలు తెలిపాయి. ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు పథక రచన చేసినట్లు తెలిసినట్లు వెల్లడించాయి. ఈ క్రమంలో భద్రతా కారణాల దృష్ట్యా స్పీకర్ ఓం బిర్లా సభను అర్ధాంతరంగా వాయిదా వేశారు. ఫలితంగా, దశాబ్దాల సంప్రదాయానికి భిన్నంగా, ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. స్పందించిన స్పీకర్‌ఈ అంశంపై స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. "రాజకీయ విభేదాలను స్పీకర్ స్థానం వరకు తీసుకురావడం ఈ సభ సంప్రదాయం కాదు. నిన్న కొంతమంది ఎంపీలు సభలో ప్రవర్తించిన తీరు హేయమైనది. ప్రధాని ప్రసంగం సమయంలో గొడవ చేయాలని కాంగ్రెస్ ఎంపీలు ప్లాన్ చేశారు. వారు ప్రధాని కుర్చీని చుట్టుముట్టారు. ఆ సమయంలో ప్రధాని సభకు వస్తే పరిస్థితి అదుపుతప్పుతుందని భావించాను. అందుకే ఆయనకు సలహా ఇచ్చి సభకు రావొద్దని చెప్పాను. ఇది పార్లమెంట్ చరిత్రలోనే మాయని మచ్చ" అని స్పీకర్ పేర్కొన్నారు.అసలేం జరిగిందిబుధవారం లోక్‌సభలో సభలో హైడ్రామా నడిచింది. దీనికి మూలం రెండు అంశాలు. ఒకటి అమెరికాతో వాణిజ్య ఒప్పందం, రెండు మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకంలోని అంశాలు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ క్రమంలో ఆయన రిటైర్డ్ జనరల్ ఎం.ఎం. నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను ప్రస్తావించారు. లద్దాఖ్ సరిహద్దు ఘర్షణల విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. దీనిపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగి సభ దద్దరిల్లింది.మహిళా ఎంపీలే అస్త్రంగా?లోక్‌సభ వర్గాలు వెల్లడించిన విషయాలు విస్తుగొలుపుతున్నాయి. "సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పక్కా ప్లాన్ చేసింది. ఇందుకోసం మహిళా ఎంపీలను ముందుంచినట్లు సమాచారం. వారు మోదీ స్థానం వద్దకు వెళ్లి ఆయన్ను చుట్టుముట్టాలని చూశారు.

# నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామకం పూర్తి చేయాలి సుప్రీంకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ యూపీఎస్సీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. వాదనలు వినిపించి విచారణను ముగించింది.ఇటీవల తెలంగాణ హైకోర్టు డీజీపీ నియామకాన్ని సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ.. పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని యూపీఎస్సీతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది సుప్రీం కోర్టు. ఈ ప్రక్రియను యూపీఎస్సీ, తెలంగాణ ప్రభుత్వం సమన్వయంతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీం న్యాయస్థానం సవరించింది. గత ఏప్రిల్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని యూపీఎస్సీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణలో పోలీస్ పరిపాలనపై ప్రభావంసుప్రీంకోర్టు తీర్పుతో తెలంగాణలో రెగ్యులర్ డీజీపీ నియామకంపై నెలకొన్న అనిశ్చితి తొలిగే అవకాశం కనిపిస్తోంది. నాలుగు వారాల్లో నియామకం పూర్తి కావాల్సి ఉండటంతో రాష్ట్ర పోలీస్ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

# అజిత్‌తో కలిసి విమానంలో నేనూ వెళ్లాల్సింది, కానీ జస్ట్ మిస్



మహారాష్ట్ర : ఇటీవల మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దివంగత అజిత్‌పవార్‌తో పాటు మరో నలుగురు వ్యక్తులు విమాన ప్రమాదంలో మృతిచెందారు. అయితే ఆయన ప్రయాణించే విమానంలో తాను వెళ్లాల్సి ఉండేనని మహారాష్ట్ర మాజీ మంత్రి, రాష్ట్రీయ సమాజ్‌పక్ష (ఆర్ఎస్‌పీ) అధినేత మహాదేవ్ జంకర్ తాజాగా వెల్లడించారు. కానీ చివరినిమిషంలో ముంబయి?కి ఆలస్యంగా చేరుకోవడంతో మిస్ అయ్యానని తెలిపారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడితూ, పలు వ్యాఖ్యలు చేశారు. విమాన ప్రమాదానికి కొద్ది రోజుల ముందు తాను అజిత్ పవార్‌తో మాట్లాడానని తెలిపారు. బారామతికి తనతో పాటు ప్రయాణించమని అజిత్ తనను ఆహ్వానించారని చెప్పారు. అయితే, తాను ముంబయికి చేరుకునే సరికి ఆలస్యం అయ్యిందని పేర్కొన్నారు. దీంతో ఆయనతో ప్రయాణించలేకపోయానని తెలిపారు. కానీ కొద్దిసేపటికి అజిత్ పవార్ ప్రయాణించే విమాన ప్రమాదానికి జరిగిందని, ఆ ప్రమాదంలో ఆయన మరణించినట్లు తెలిసిందని మహాదేవ్ జంకర్ చెప్పారు. కాగా, అజిత్ పవార్ మరణంతో తాను ఒక్కసారిగా షాక్‌కుగురయ్యానని ఆయన చెప్పారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని జంకర్? అన్నారు. కాగా, ధంగర్ వర్గానికి చెందిన జంకర్, పశ్చిమ మహారాష్ట్ర, విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లోని కొన్ని జిల్లాల్లో ప్రభావం ఉన్న ఆర్ఎస్‌పీకీ నాయకత్వం వహిస్తున్నారు. ఆయన 2016లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రిగా పనిచేశారు.ఇదిలా ఉండగా, అజిత్ పవార్ చివరి ఫోన్‌కాల్ గురించి నడుస్తోన్న తీవ్ర చర్చలు ఓ కొలిక్కి వచ్చాయి. ఆ విషయంపై అజిత్ పవార్ బంధువు శ్రీజిత్ పవార్ మీడియాతో మాట్లాడారు. ఆ ఫోన్ కాల్‌లో అజిత్, 'కుల, మత తేడా లేకుండా అందరితోపాటు సమానంగా ముందుకు వెళుతున్నాం. అందరికీ న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నాం' అని అన్నట్లు ఉందని స్పష్టం చేశారు.సునేత్ర ఇంటికి వెళ్లిన శరద్‌పవార్ఎన్‌సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్‌బుధవారం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి సునేత్రా పవార్? ఇంటికి వెళ్లారు. అనంతరం మాజీ ఉప ముఖ్యమంత్రి, దివంగత అజిత్ పవార్‌కు నివాళి అర్పించారు. ఆ తర్వాత అజిత్ పవార్ కుమారులైన పార్థ్ పవార్, జయ్ పవార్‌లు శరద్ పవార్‌ను కలిశారు. బారామతిలో పవార్ కుటుంబం స్థాపించిన విద్యాసంస్థ విద్యా ప్రతిష్ఠాన్‌లో ఈ భేటీ జరిగింది. దాదాపు గంటన్నర పాటు వారు పలు విషయాల గురించి మాట్లాడుకున్నారు. అయితే, వారు ఏ విషయంపై మాట్లాడుకున్నారనే విషయం బహిర్గతం కాలేదు.విమాన దుర్ఘటన పూర్తిగా ప్రమాదమే!జనవరి 28న, మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ (66) దుర్మరణం చెందారు. పుణె జిల్లాలోని బారామతిలో ఆయన ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలడంతో ఆయన మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఆయనతో పాటు మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం ఆయన ముంబయి నుంచి బారామతి వెళ్తుండగా ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. అయితే, విమాన ప్రమాదం వెనుక ఏదైనా కుట్రకోణం ఉందన్న ఊహాగానాలు మొదలయ్యాయి. మరోవైపు, ప్రమాదంపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆమె అధికారులను కోరారు.ఈ నేపథ్యంలో ఎన్‌సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. విమాన దుర్ఘటన పూర్తిగా ప్రమాదమేనని, దీన్ని రాజకీయం చేయొద్దని ఆయన చెప్పారు. అజిత్ పవార్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఓ సమర్థుడైన నాయకుడిని రాష్ట్రం కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని ఎన్నటికీ పూడ్చలేమని, ప్రతిదీ మన చేతుల్లో లేదన్నారు. రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దయచేసి ఈ విషాదాన్ని రాజకీయం చేయొద్దని శరద్ పవార్ విజ్ఞప్తి చేశారు.

# బాలికపై సామూహిక అత్యాచారం ఆరుగురు బాలురు అరెస్ట్




భువనేశ్వర్: ట్యూషన్ నుంచి ఇంటికి వెళ్తున్న బాలికను ఆరుగురు బాలురు అడ్డుకున్నారు. ఆమెను ఒక చోటకు తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని వీడియో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. బాలిక తండ్రి ఫిర్యాదుతో ఆరుగురు బాలురను పోలీసులు అరెస్ట్ చేశారు. ఒడిశాలోని బోలంగీర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తురైకేలా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతానికి చెందిన 15 ఏళ్ల బాలిక 9వ తరగతి చదువుతున్నది.కాగా, గత ఏడాది డిసెంబర్ 27న ఆ బాలిక ట్యూషన్ నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్నది. ఆరుగురు బాలురు ఆమెను అడ్డుకుని ఒకచోటకు తీసుకెళ్లారు. సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని వీడియో రికార్డ్ చేశారు. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని ఆ బాలికను బెదిరించారు.మరోవైపు ఆ బాలురు ఇటీవల ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో బాలిక తండ్రికి ఈ విషయం తెలిసింది. ఫిబ్రవరి 3న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.నిందితులైన ఆరుగురు బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీడియో రికార్డ్ చేసిన మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడైన 17 ఏళ్ల బాలుడ్ని వయోజనుడిగా పరిగణించాలని కోర్టును కోరుతామని పోలీస్ అధికారి వెల్లడించారు.

# భారత్, అమెరికా ట్రేడ్ డీల్‌పై వచ్చేవారం సంతకాలు



భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన సంయుక్త ప్రకటనపై మరో నాలుగైదు రోజుల్లో సంతకాలు జరిగే అవకాశముందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ వెల్లడించారు. ఆ ప్రకటన ద్వారా ఇరుదేశాల మధ్య వాణిజ్య సహకారానికి స్పష్టమైన దిశా నిర్దేశం కలుగుతుందని తెలిపారు. ఈ మేరకు దిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.సంయుక్త ప్రకటన తర్వాత అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అనుకూలంగా టారిఫ్‌లను తగ్గిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేయనున్నట్లు పీయూశ్ గోయల్ చెప్పారు. ప్రస్తుతం భారతీయ వస్తువులపై 25 శాతం పరస్పర సుంకం అమలులో ఉంది. అదనంగా రష్యా క్రూడ్ ఆయిల్ కొనుగోళ్ల కారణంగా మరో 25 శాతం అదనపు సుంకం విధిస్తున్నారు. అయితే ఈ సుంకాలను తగ్గించి 18 శాతానికి తీసుకురావాలని అమెరికా నిర్ణయించే అవకాశం ఉందని తెలిపారు. ఇది అమల్లోకి వస్తే భారత ఎగుమతిదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశంగా మారనుంది. ముఖ్యంగా టెక్స్?టైల్స్, ఫార్మా, ఇంజినీరింగ్ గూడ్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు గణనీయమైన లాభం చేకూరే అవకాశముంది.లీగల్ అగ్రిమెంట్? అమల్లోకి వచ్చిన తర్వాతే!జాయింట్ స్టేట్‌మెంట్ తర్వాత పూర్తి స్థాయి లీగల్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేయాల్సి ఉంటుందని పీయూశ్ గోయల్ స్పష్టం చేశారు. మార్చి మధ్య నాటికి ఆ ఒప్పందం కుదిరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లీగల్ అగ్రిమెంట్ అమల్లోకి వచ్చిన తర్వాతే భారత్ తన ఎంఎఫ్ఎన్ టారిఫ్‌లు తగ్గించగలదని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వివరించారు. అమెరికా సుంకాలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా మారుతాయని, భారత్‌లో మాత్రం చట్టపరమైన ప్రక్రియ తర్వాతే అమలులోకి వస్తాయని తెలిపారు.పూర్తిగా వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందమేఈ ఒప్పందంలో పెట్టుబడులకు సంబంధించిన ఎలాంటి కట్టుబాట్లు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది పూర్తిగా వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందమేనని పీయూశ్ గోయల్ పేర్కొన్నారు. అలాగే, కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ కూడా సుంకాలు తగ్గించనున్నట్లు తెలిపారు. ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పరపూరకంగా ఉన్నాయని చెప్పారు. ట్రేడ్ డీల్ వల్ల ఇరువైపులా లాభాలే ఉంటాయని అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలకలం నర్సుపై కాల్పులు జరిపి హత్య



భోపాల్: ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే నర్సును ఒక వ్యక్తి హత్య చేశాడు. గన్‌తో ఆమెపై కాల్పులు జరిపి చంపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. నర్సు హత్యపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. షాగఢ్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో 25 ఏళ్ల దీప్‌శిఖా చదర్ స్టాఫ్ నర్సుగా పని చేస్తున్నది. బుధవారం రాత్రి 8 గంటలకు ఆమె ఆసుపత్రికి చేరుకున్నది. నైట్ డ్యూటీ కోసం సిద్ధమవుతున్నది.కాగా, ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద నర్సు దీప్‌శిఖా ఉన్నది. గుర్తు తెలియని వ్యక్తి ఆమెపై దాడి చేశాడు. నర్సును కిందకు తోసి గన్‌తో మూడు రౌండ్లు కాల్పులు జరిపి పారిపోయాడు. రక్తపు మడుగులో కుప్పకూలిన దీప్‌శిఖా అక్కడికక్కడే మరణించింది. ఈ విషయం తెలుసుకుని స్థానికులు భయాందోళన చెందారు.మరోవైపు ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు ఆ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. నర్సు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు.వెల్లడించారు.

# తొలిసారి టీ20 ప్రపంచకప్ బరిలో ఐదుగురు టీమిండియా ప్లేయరు



సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ప్రధాన లక్ష్యం టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను కాపాడుకోవడమే. 2024లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వెస్టిండీస్‌లో జరిగిన టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా ఈసారి స్వదేశంలో టోర్నమెంట్ ఆడనుంది. సూర్య కూడా ఈసారి జట్టుకు నాయకత్వం వహిస్తాడు. సూర్య సేనలో యువ ఆటగాళ్ల బృందం ఉంది. సూర్య జట్టులోని చాలా మంది ఆటగాళ్లకు ప్రపంచ కప్ అనుభవం ఉంది, కానీ ఐదుగురు ఆటగాళ్లు తొలిసారి టీ20 ప్రపంచ కప్‌లో ఆడుతున్నారు.ఇక సూర్య ఆర్మీ గురించి చెప్పాలంటే అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్. 15 మంది సభ్యులతో కూడిన జట్టులో హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, రింకూ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ ఉన్నారు.తొలిసారి టీ20 ప్రపంచ కప్ ఆడనున్న ఆటగాళ్లు..స్టార్మీ ఓపెనర్ అభిషేక్ శర్మ, తుఫాన్ బ్యాట్స్‌మన్ రింకు సింగ్, ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్, బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ తొలిసారి టీ20 ప్రపంచ కప్‌లో ఆడనున్నారు. వరుణ్ చక్రవర్తి, ఇషాన్ కిషన్ మినహా, సూర్య, పాండ్యా, దూబే, అర్ష్‌దీప్, కుల్దీప్, బుమ్రా, శాంసన్ సహా మిగిలిన ఆటగాళ్ళు రోహిత్ కెప్టెన్సీలో ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమయ్యారు. చక్రవర్తి, ఇషాన్ కిషన్ 2021లో భారత జట్టు తరపున టీ20 ప్రపంచ కప్ ఆడారు.అభిషేక్ శర్మ: ప్రపంచ కప్‌లో తొలిసారి ఆడుతున్న ఆటగాళ్లలో, టోర్నమెంట్‌లో భారత జట్టుకు మంచి ఆరంభం ఇవ్వడం అభిషేక్ బాధ్యత. ఇన్నింగ్స్‌ను ప్రారంభించే బాధ్యత ఆయనదే. ప్రస్తుతం ఆయన అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత రోహిత్ శర్మ స్థానంలో అభిషేక్ జులై 2024లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి జట్టులో రెగ్యులర్‌గా ఉన్నాడు. భారతదేశం తరపున 38 టీ20 మ్యాచ్‌ల్లో, అతను 194.74 స్ట్రైక్ రేట్, 37.05 సగటుతో 1297 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి.వాషింగ్టన్ సుందర్: 2017లో భారతదేశం తరపున టీ20 అరంగేట్రం చేసిన వాషింగ్టన్ సుందర్ తన తొలి ప్రపంచ కప్‌లో కూడా ఆడనున్నాడు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందే గాయపడినప్పటికీ, అతను ఇప్పుడు ఫిట్‌నెస్ మార్గంలో ఉన్నాడు. టోర్నమెంట్ ప్రారంభమయ్యే సమయానికి పూర్తిగా ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నారు. సుందర్ భారతదేశం తరపున 58 టీ20 మ్యాచ్‌లు ఆడి 51 వికెట్లు పడగొట్టాడు.తిలక్ వర్మ: రిటైర్మెంట్ తర్వాత టీ20 జట్టులో విరాట్ కోహ్లీకి నంబర్ త్రీ బ్యాట్స్‌మన్‌గా ఉన్న తిలక్ వర్మ కూడా తొలిసారి ప్రపంచ కప్‌లో ఆడనున్నాడు. గత నెలలో దిగువ శస్త్రచికిత్స తర్వాత, అతను మ్యాచ్-ఫిట్, టోర్నమెంట్‌కు సిద్ధంగా ఉన్నాడు. తిలక్ 2023లో ఈ ఫార్మాట్‌లో భారత జట్టు తరపున అరంగేట్రం చేశాడు. 40 మ్యాచ్‌లు ఆడి, 49.29 సగటు, 144.09 స్ట్రైక్ రేట్‌తో 1183 పరుగులు చేశాడు.రింకు సింగ్: గత టీ20 ప్రపంచకప్‌లో రిజర్వ్ ప్లేయర్‌గా ఉన్న రింకు సింగ్ ఈసారి 15 మంది సభ్యుల ప్రధాన జట్టులోకి ఎంపికయ్యాడు. అతను 2023లో అంతర్జాతీయ టీ20లో అరంగేట్రం చేశాడు. అతను భారతదేశం తరపున 40 మ్యాచ్‌లు ఆడి, 161.05 స్ట్రైక్ రేట్, 45.78 సగటుతో 641 పరుగులు చేశాడు.హర్షిత్ రాణా: తన తొలి టీ20 ప్రపంచ కప్ ప్రదర్శనకు సిద్ధమవుతున్న ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ టోర్నమెంట్‌లో టీమిండియా ఎక్స్-ఫాక్టర్‌గా నిరూపించబడవచ్చు. అతను గత జనవరిలో ఈ ఫార్మాట్‌లో భారతదేశం తరపున అరంగేట్రం చేశాడు. భారతదేశం తరపున తొమ్మిది టీ20ఐ మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు పడగొట్టాడు.

# పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి త్వరలో బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం




దేశంలో కోట్లాది మంది ప్రైవేట్ ఉద్యోగులు పీఎఫ్ అకౌంట్లు కలిగి ఉన్నారు. ఈ ఖాతాలతో ప్రైవేట్ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు అనేక ప్రయోజనాలు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. పీఎఫ్ ఖాతాలోని సొమ్ముపై వార్షిక వడ్డీ అందించడంతో పాట 60 ఏళ్లు పూర్తైన తర్వాత నెలనెలా పెన్షన్ కూడా ఇస్తోంది. ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు ఈపీఎఫ్‌వో సౌకర్యంతో ఆర్థిక భద్రత పొందుతున్నారు. ఇటీవల ఈపీఎఫ్‌వోలో కేంద్రం అనేక సంస్కరణలు చేపుడుతోంది. ఈపీఎఫ్‌వో 3.0లో భాగంగా పీఎఫ్ ఖాతాదారులు ఉపయోగపడేపలా అనేక నిబంధనలను సడలించింది. పీఎఫ్ విత్ డ్రాలను సులభతరం చేయడంతో పాటు ఆన్‌లైన్ ద్వారా సులువుగా అన్నీ సేవలు పొందేలా త్వరలో కొత్త పోర్టల్‌ను కూడా తీసుకురానుంది. ఈ క్రమంలో పీఎఫ్ ఖాతాదారులకు షాకిచ్చేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.వడ్డీ తగ్గింపు..?పీఎఫ్ అకౌంట్లోని డబ్బులపై కేంద్రం ప్రతీ ఏటా వార్షిక వడ్డీ అందిస్తూ ఉంటుంది. ఈ వడ్డీ ఒకేలా ఉండదు. ప్రతీ ఏడాది ఈ వడ్డీ రేటు మారుతూ ఉంటుంది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే ముందు ఆర్థిక సంవత్సరానికి ఎంత వడ్డీ ఇవ్వాలనేది కేంద్రం ప్రకటించడం అనవాయితీగా వస్తోంది. త్వరలో 2026-27 ఫైనాన్షియల్ ఇయర్ స్టార్ట్ కానున్న క్రమంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈపీఎఫ్‌వో వడ్డీ రేటును కేంద్రం త్వరలో ప్రకటించనుంది. అయితే ఈ సారి వడ్డీ రేటును తగ్గించనుందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం పీఎఫ్ డిపాజిట్లపై వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. దీనిని 8.20 శాతం లేదా 8 శాతానికి తగ్గించవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మార్చి తొలివారంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశం జరగనుంది. ఈ సమీక్ష సమావేశంలో వడ్డీని ఫిక్స్ చేయనున్నారని సమాచారం. ఒకవేళ వడ్డీ తగ్గిస్తే పీఎఫ్ అకౌంట్లు ఉన్న కోట్లాది మందికి ఇది పెద్ద షాక్ అని చెప్పవచ్చు.తగ్గనున్న ఆదాయంవడ్డీ రేటును తగ్గించడం వల్ల పీఎఫ్ డిపాజిట్లపై వచ్చే ఆదాయం తగ్గనుంది. జీతంపై ఆధారపడి జీవించేవారికి ఇది షాక్‌గా చెప్పవచ్చు. తొలుత సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో వడ్డీని నిర్ణయించి కేంద్ర ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపుతారు. కేంద్రం ఆర్థికశాఖ నిర్ణయం తీసుకుని ప్రకటించనుంది. అనంతరం కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ నోటిఫై చేస్తుంది. ఈ నోటిఫికేషన్ తర్వాత పీఎఫ్ ఖాతాదారుల అకౌంట్లో వడ్డీని జమ చేస్తారు. ఉద్యోగులు ఈపీఎఫ్‌వో వెబ్‌సైట్లోకి వెళ్లి వడ్డీని చెక్ చేసుకోవచ్చు. అటు మార్చిలో జరగనున్న పీఎఫ్ కనీస వేతన పరిమితిని కూడా పెంచనున్నారని తెలుస్తోంది.

# ఐసీసీ కాంట్రాక్ట్ రూల్స్ బ్రేక్ చేసిన పీసీబీ



టీ20 వరల్డ్ కప్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌కు ఎప్పుడూ విపరీతమైన క్రేజ్ ఉంటుంది. అయితే, ఈసారి ఫిబ్రవరి 15న కొలంబోలో జరగాల్సిన ఈ మ్యాచ్‌పై పాకిస్థాన్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమ జట్టు టోర్నమెంట్‌లో పాల్గొంటుందని, కానీ భారత్‌తో మాత్రం ఆడదని పాక్ ప్రభుత్వం సోషల్ మీడియా ద్వారా సంకేతాలు ఇచ్చింది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ పాకిస్థాన్‌కు వెళ్లనని చెప్పినప్పటి నుంచి ఈ వివాదం కొనసాగుతోంది. అప్పుడు కుదిరిన ఒప్పందం ప్రకారం.. పాక్ కూడా భారత్ రావాల్సిన పని లేదు కానీ తటస్థ వేదికపై మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.ఇప్పుడు శ్రీలంకలో తటస్థ వేదికపై మ్యాచ్ జరగనున్నప్పటికీ, పాక్ ఆడనని చెప్పడం ఐసీసీ నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుంది. ఐసీసీ ఒప్పందంలో ఫోర్స్ మేజ్యూర్ అనే క్లాజ్ ఉంటుంది. దీని ప్రకారం ప్రకృతి విపత్తులు లేదా అనూహ్య రాజకీయ సంక్షోభాలు ఏర్పడితేనే మ్యాచ్ ఆపడానికి వీలుంటుంది. కానీ, కేవలం రాజకీయ అభ్యంతరాల సాకుతో మ్యాచ్ ఆడనని చెప్పడం ఈ నిబద్ధన కిందకు రాదని ఐసీసీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. వచ్చే 48 గంటల్లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దీనిపై ఒక అధికారిక వివరణ ఇవ్వాల్సి ఉంది. లేదంటే ఐసీసీ కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వివాదం కేవలం క్రికెట్‌కే పరిమితం కాకపోవచ్చు. పాకిస్థాన్ ప్రభుత్వం భారత్‌తో ఏ ఆటలోనూ ఆడకూడదని నిర్ణయించుకుంటే, అది అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ దృష్టికి వెళ్తుంది. ఇలాంటి వివక్షాపూరిత నిర్ణయాల వల్ల పాకిస్థాన్‌పై అన్ని క్రీడల్లోనూ నిషేధం పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీకి ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు కాబట్టి ఐసీసీ వేచి చూస్తోంది. ఒకవేళ పాక్ బాయ్‌కాట్‌కే మొగ్గు చూపితే, ఐసీసీ తన కాంట్రాక్ట్ పవర్స్ ఉపయోగించి భారీ జరిమానా విధించడమే కాకుండా, పాయింట్లు కోత విధిం లేదా టీమ్‌ను డిస్క్వాలిఫై చేయడం వంటి చర్యలు తీసుకోవచ్చు.

# నెలకు రూ.1000, ఒకేసారి లక్ష పెట్టుబడి




డబ్బులు సంపాదించేందుకు రకరకాల మార్గాలు ఉన్నాయి. తక్కువ సమయంలోనే ఎక్కువ రాబడి ఇచ్చే స్కీమ్‌లు కొన్ని ఉండగా, తక్కువ మొత్తంలో ధీర్ఘకాలంగా పెట్టుబడి పెడుతూ ఎక్కువ రాబడి సృష్టించే మార్గాలు కూడా ఉన్నాయి.
మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు తరచుగా దీర్ఘకాలిక సంపద వృద్ధి గురించి ఒక ప్రశ్నను ఎదుర్కొంటారు. సిప్ లేదా ఏకమొత్తం పెట్టుబడి? ఇందులో ఏది బెటర్ అని. అయితే దీనిని అర్థం చేసుకోవడానికి 20 సంవత్సరాల కాలంలో నెలవారీ రూ.1,000 సిప్, లేదా ఒకేసారి రూ.1 లక్ష ఏకమొత్తం పెట్టుబడి. ఈ రెండింటిపైనా 15% వార్షిక రాబడిని ఊహించవచ్చు.20 సంవత్సరాలలో 15% వార్షిక రాబడి అనేది చాలా ఎక్కువ అంచనా కాదు. ప్రధాన భారతీయ ఫండ్ హౌస్‌ల నుండి దాదాపు 300 యాక్టివ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌ల డేటా ప్రకారం.. అనేక ఫండ్‌లు 20 సంవత్సరాలలో 15% నుండి 18% రాబడిని అందించాయి. అవి సిప్ ద్వారా లేదా లంప్ సమ్ పెట్టుబడుల ద్వారా అయినా. ముఖ్యంగా మిడ్-క్యాప్, ఫ్లెక్సిక్యాప్, మల్టీ-క్యాప్, వాల్యూ, సెక్టోరల్/థీమాటిక్ ఫండ్లలో ఇటువంటి మంచి రాబడి కనిపించింది. దీని అర్థం సరైన ఫండ్ ఎంపికతో 15% దీర్ఘకాలిక రాబడి సాధ్యమవుతుంది.నిమిషాలే కీలకం.. అదేంటో లంప్సమ్ పెట్టుబడులు ఎలా పని చేస్తాయి?
సిప్‌లో మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని పెట్టుబడి పెడతారు. ఇది పని చేసే నిపుణులు, కొత్త పెట్టుబడిదారులలో ప్రసిద్ధి చెందింది. ఎందుకంటే ఇది పెట్టుబడి అలవాటును పెంచుతుంది. మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని సగటున అంచనా వేస్తుంది. అలాగే ఒకేసారి పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టవలసిన అవసరాన్ని తొలగిస్తుంది. మరోవైపు ఏకమొత్తం పెట్టుబడులు ఒకేసారి పెద్ద మొత్తాన్ని పెట్టుబడి పెట్టడాన్ని కలిగి ఉంటాయి. మిగులు నిధులు, ఎక్కువ పెట్టుబడి కాలం ఉన్నవారికి ఈ పద్ధతి ప్రయోజనకరంగా ఉంటుంది.ప్రభుత్వం కీలక నిర్ణయంనెలకు రూ.1000 పెట్టుబడితో..
నెలవారీ సిప్ రూ.1,000 (20 సంవత్సరాలు, 15% రాబడి)
మొత్తం పెట్టుబడి: రూ.2,40,000
అంచనా వేసిన రాబడి: రూ.10,87,073
20 సంవత్సరాల తర్వాత మొత్తం విలువ: రూ.13,27,073
ఒకేసారి లక్ష పెట్టుబడి:
రూ.1 లక్ష ఏకమొత్తం పెట్టుబడి (20 సంవత్సరాలు, 15% రాబడి)
లంప్సమ్ పెట్టుబడి: రూ.1,00,000
అంచనా వేసిన రాబడి: రూ.15,36,654
20 సంవత్సరాల తర్వాత మొత్తం విలువ: రూ.16,36,654
రెండింటిలో ఏది మంచిది?
రాబడి పరంగా రెండింటి మధ్య పెద్దగా తేడా లేనప్పటికీ సిప్‌లు కొన్ని స్పష్టమైన ప్రయోజనాలను అందిస్తాయి. తక్కువ మొత్తంతో ప్రారంభించి మార్కెట్ హెచ్చుతగ్గుల నుండి ప్రయోజనం పొందడం, ఎక్కువ కాలం పాటు పెట్టుబడిని నిర్వహించడం. సిప్‌లు ఏకమొత్తం పెట్టుబడులు రెండూ 20 సంవత్సరాలలో గణనీయమైన సంపదను సృష్టించగలవు. , కొత్త -ు సిప్‌లు మరింత అనుకూలమైనదిగా ఉంటుంది.

# ఏకంగా 32 మందిని తొక్కేస్తూ దూసుకొచ్చిన యువ కెరటం



న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ ఆడిన ఇన్నింగ్స్ అతని కెరీర్‌నే మలుపు తిప్పింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో కెరీర్‌లో మొదటి అంతర్జాతీయ టీ20 సెంచరీ బాదిన ఇషాన్, ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 32 స్థానాలు ఎగబాకి 32వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. వరల్డ్ కప్‌లో భారత్ తరపున ఓపెనర్‌గా ఎవరు ఆడాలనే చర్చకు ఇషాన్ తన బ్యాట్‌తో సమాధానం చెప్పాడు. మరోవైపు శివం దూబే కూడా 17 మందిని వెనక్కి నెట్టి 41వ స్థానానికి చేరుకుని ఆశ్చర్యపరిచాడు.చాలా కాలం తర్వాత జట్టులోకి వచ్చిన సంజూ శామ్సన్‌కు కివీస్ సిరీస్ ఒక గోల్డెన్ ఛాన్స్. కానీ ఐదు మ్యాచ్‌ల్లోనూ సంజూ కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు. దీని ప్రభావం అతని ర్యాంకింగ్‌పై తీవ్రంగా పడింది. గత వారంలో 51వ స్థానంలో ఉన్న సంజూ, ఇప్పుడు 56వ ర్యాంక్‌కు పడిపోయాడు. వరల్డ్ కప్ తుది జట్టులో సంజూకు చోటు దక్కడం ఇప్పుడు కష్టంగానే కనిపిస్తోంది. తిలక్ వర్మ కూడా ఒక స్థానాన్ని కోల్పోయి ప్రస్తుతం నాలుగో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు.టీ20ల్లో భారత్ కొత్త సెన్సేషన్ అభిషేక్ శర్మ తన నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. 917 రేటింగ్ పాయింట్లతో అతను ప్రపంచంలోనే అత్యుత్తమ టీ20 బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ఇక టీ20 స్పెషలిస్ట్ సూర్యకుమార్ యాదవ్ కివీస్ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచినందుకు ప్రతిఫలం దక్కింది. అతను 7వ స్థానం నుంచి 6వ స్థానానికి ఎగబాకాడు. వరల్డ్ కప్ నాటికి సూర్య మళ్లీ టాప్-3లోకి వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బంగారం ధరలపై షాకింగ్ న్యూస్ మళ్లీ పెరిగిన ధరలు



అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. డాలర్ బలపడటం, భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్ క్రమంలో గోల్డ్, సిల్వర్ ధరల్లో పెరుగుదల నమోదవుతోంది. గత కొద్ది రోజులుగా పడిసి ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రకటన తర్వాత బంగారం ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. బుధవారం బంగారం ధరలు రూ.7 వేల మేర పెరగ్గా.. వెండి ధరలు రూ.20 వేల మేర పెరిగాయి. ఈ క్రమంలో గురువారం మరోసారి స్వల్పంగా గోల్డ్ ధరలు పెరిగాయి. ఈ పెరుగుదల అనంతరం దేశంలోని వివిధ నగరాల్లో బంగారంతో పాటు వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.ప్రాంతాల వారీగా బంగారం ధరలు..-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,59,450గా ప్రస్తుతం కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,59,440 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,46,160గా ఉంది. బుధవారం దీని ధర రూ.1,46,150 వద్ద స్థిరపడింది.-ఇక విజయవాడ, విశాఖపట్నంలో చూస్తే 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,59,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,46,160గా ఉంది.-చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ బంగారం ధర రూ.1,62,570 వద్ద కొనసాగుతోంది. నిన్న ఇది రూ.1,62,560గా ఉంది. అటు 22 క్యారెట్ ధర రూ.1,49,010గా ఉండగా.. బుధవారం రూ.1,49,000 వద్ద స్థిరపడింది.-బెంగళూరులో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,59,450 వద్ద కొనసాగుతోండగా.. బుధవారం రూ.1,59,440గా ఉంది. 22 క్యారెట్ల రేటు రూ.1,46,160గా కొనసాగుతోండగా.. నిన్న రూ.1,46,150 వద్ద స్థిరపడింది..-ఢిల్లీలో 24 క్యారెట్ల ధర రూ.1,59,600గా కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,46,310గా ఉంది. వెండి ధరలు ఇలా..-హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.3,20,100 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.3.20 లక్షలుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి.-ఇక చెన్నైలో కేజీ సిల్వర్ ధర రూ.3,20,100 వద్ద కొనసాగుతోండగా.. బుధవారం రూ.3.20 లక్షల వద్ద స్థిరపడింది.-ఢిల్లీలో కేజీ సిల్వర్ ధర రూ.3,20,100గా ఉండగా.. బెంగళూరులో కూడా ఇదే ధరలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి.

## 'కోట్ల రెమ్యునరేషన్లు కావాలి కానీ'.. టాలీవుడ్‌పై బండి సరోజ్ కుమార్ సంచలన పోస్ట్.



బండి సరోజ్ కుమార్ అలియాస్ పబ్లిక్ స్టార్.. ఈ తెలుగు నటుడి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. నిర్బంధం, మాంగల్యం, సూర్యాస్తమయం.. లాంటి బోల్డ్ సినిమాలతో తెలుగు నాట మంచి గుర్తింపు తెచ్చుకున్నాడీ ట్యాలెంటెడ్ యాక్టర్. కేవలం నటుడిగానే కాదు డైరెక్టర్ గానూ సత్తా చాటాడు సరోజ్ కుమార్. తన మొదటి మూడు సినిమాలన్నీ యూట్యూబ్ లో రిలీజ్ కావడం గమనార్హం. అయితే పరాక్రమం సినిమా మాత్రం థియేటర్లలో రిలీజైంది. ఈ సినిమాలో హీరోగా నటించడమే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగానూ మెప్పిం చాడీ పబ్లిక్ స్టార్. ఇక గతేడాది సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా నటించిన మోగ్లీ సినిమాలో విలన్ గా భయపెట్టాడు సరోజ్ కుమార్. ఇదిలా ఉంటే విషయమేదైనా ముక్కుసూటిగా మాట్లాడుతుంటాడీ నటుడు. మోగ్లీ సినిమా రిలీజ్ కు ముందు కూడా ఇతను పెట్టిన పోస్టులు కొన్ని తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. తాజాగా ట్విట్టర్ వేదికగా మరో సంచలన పోస్ట్ పెట్టాడు సరోజ్ కుమార్. ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారిన రివ్యూ మాఫియాలు, కేసులు, టికెట్ రేట్ల పెంపు తదితర అంశాలపై తన అభిప్రాయాలన్నింటినీ ఈ ట్వీట్ తో పంచుకున్నాడు.'కవర్లు తీసుకొని పెయిడ్ రివ్యూలు రాసే కొంత మంది అమ్ముడుపోయిన జర్నలిస్టులను పబ్లిక్ ఎప్పుడో వెలివేసింది. వీళ్ల రివ్యూలను పక్కన పెట్టండి. ఇంటర్వ్యూలకి కూడా వ్యూస్ రావు. నిన్న మొన్న వచ్చిన జూశీఒఝర్ కుర్రాళ్ళకి లక్షల్లో వ్యూస్ వస్తున్నాయి. దీవఝబంవ "ష్ట్రవఎ నఱంఎబంం ఎఱఅవఝ. అలాగే యూట్యూబ్ లో రివ్యూస్ ఇచ్చే అఅనవజూవఅవత్ తీవజఱవషవతీం లో ఖబ్ష్ట్రవతఱఎఎ లేదు అని పబ్లిక్ భావించినప్పుడు వాళ్లే అస్త్రఅశీతీవ చేస్తారు. ాతీఅఎశ్రీవ 19 అని ఒకటి ఉంది. దాని పైన౧ాxూ వేసి పోరాడండి. లేదా రివ్యూ నచ్చకపోతే డైరెక్ట్ గా ఫైట్ చెయ్యండి. అంతే కానీ ఈ కేసులు పెట్టి వాళ్ళ గొంతుకి మరింత బలం ఇవ్వడం తప్ప ఒరిగేదేమీ లేదు. అన్నిటికంటే ముఖ్యంగా టికెట్ రెట్లపైన నియంత్రణ తీసుకొస్తే ఖీశశ్‌టఝశ్రీశ్రీం వద్దన్నా పెరుగుతాయి. రెమ్యూనరేషన్లూ కావాలి, కలెక్షనూ కావాలి. మళ్లీ ఎవ్వడూ నోరు మెదపకూడదు' అని ట్విట్టర్ లో రాసుకొచ్చాడు పబ్లిక్ స్టార్. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ గా మారింది.

## బూతు పాట కాంట్రవర్సీ హీరో చంద్రహాస్‌పై పోలీస్ కేసు నమోదు



'బరాబర్ ప్రేమిస్తా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో చంద్రహాస్ పాడిన 'గుంజీ గుంజీ' పాట తీవ్ర వివాదాస్పదమవుతోంది. ఈ పాట లిరిక్స్ లో బూతులు ఉండడం, దానిని చంద్రహాస్ సినీ ప్రముఖులు, మహిళల ముందే పాడడంపై చాలా మంది మండిపడుతున్నారు హీరో చంద్రహాస్ తీరును తప్పుపడుతున్నారు. అయితే తన సాంగ్ పై వస్తోన్న విమర్శలకు చంద్రహాస్ కూడా గట్టిగానే స్పందించాడు ఈ మేరకు ఒక వీడియో కూడా రిలీజ్ చేసి ఎవరికీ క్షమాపణలు చెప్పేది లేదని ఖరాఖండిగా చెప్పాడు. అయితే ఇప్పుడీ కాంట్రవర్సీ సాంగ్ కు సంబంధించి చంద్రహాస్ పై హైదరాబాద్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనట్లు తెలుస్తోంది. స్టేజ్ పై బూతు పాట పాడి అవమానించినట్లు ప్రభాకర్ కుమారుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ ప్రముఖ టీవీ ఎడిటర్ చేసిన ఫిర్యాదు మేరకు చంద్రహాస్ పై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.బుల్లితెర మెగాస్టార్ ప్రభాకర్ వారుసుడిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు చంద్రహాస్. నిర్మలా కాన్వెంట్ వంటి సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించిన అతను రామ్ గనర్ బన్నీ సినిమాతో హీరోగా మారాడు. ఇందులో అతని డ్యాన్సులు, ఫైట్లకు మంచి మార్కులే పడ్డాయి. అయితే సినిమాల కంటే తన ప్రవర్తనతోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నాడు చంద్రహాస్. సినిమా ఫంక్షన్లు, ఈవెంట్లలో అతని బిహేవియర్ ను చూసి 'యాటిట్యూడ్ స్టార్' అని ట్యాగ్ ఇచ్చేసారు నెటిజన్లు. మొదటి సినిమా తరవాత చాలా గ్యాప్ తీసుకున్న ఈ హీరో ఇప్పుడు 'బరాబర్ ప్రేమిస్తా' అంటూ మరో సినిమాతో ఆడియెన్స్ ముందుకు వస్తున్నాడు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్లలో భాగంగా ఇటీవలే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమంలో చంద్రహాస్ ఒక బూతు పాటను పాడడం ఇప్పుడు వివాదానికి కారణమైంది.

## వారిపై చర్యలు తీసుకోండి..! పోలీసులను ఆశ్రయించిన హీరోయిన్ ఈషా రెబ్బ



ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా లో సెలబ్రెటీల పై విపరీతమైన ట్రోలింగ్స్, విమర్శలు ఎక్కువయ్యాయి. కొందరు కేటుగాళ్లు సెలబ్రెటీల ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేసి అసభ్యకరమైన ఫోటోలు షేర్ చేయడం, పిచ్చి పిచ్చి కామెంట్స్ చేయడంలాంటివి చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది దీని పై పోలీసులను ఆశ్రయించారు కూడా.. కొందరు స్టార్ హీరోలు , హీరోయిన్స్ కూడా తమ అనుమతి లేకుండా ఫోటోలు వాడుకోవద్దు అంటూ కోర్టులను కూడా ఆశ్రయించారు. తాజాగా ఓ హీరోయిన్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన పై సోషల్ మీడియా లో వచ్చిన కామెంట్స్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. ఇంతకూ ఆమె ఎవరో కాదు తెలుగు హీరోయిన్ ఈషా రెబ్బ.తాజాగా ఈషా రెబ్బ బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించింది. ఇన్స్టాగ్రామ్ లో తాను పెట్టిన పోస్ట్ కు అసభ్యంగా కామెంట్స్ పెట్టిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది హీరోయిన్ ఈషా రెబ్బ. కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు.ఒక వ్యక్తి ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి అసభ్యంగా కామెంట్స్ పెట్టినట్టు గుర్తించారు పోలీసులు. ఇక ఈషా రెబ్బ విషయానికొస్తే చిన్న చిన్న పాత్రలతో కెరీర్ మొదలు పెట్టిన ఈషా రెబ్బ.. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. అలాగే సెకండ్ హీరోయిన్ గాను మెప్పించింది. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించింది. ఇక ఇటీవలే ఓం శాంతి శాంతి శాంతిః అనే సినిమాలో నటించింది ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.

## అతనికంటే లక్ష ఎక్కువ ఇస్తేనే చేస్తా అని చెప్పా





తెలుగు సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు రవిబాబు. గతంలో ఓ ఇంటర్వ్యూలో రవిబాబు తన కెరీర్‌లోని కొన్ని ఆసక్తికర విషయాలను, చేదు అనుభవాలను పంచుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో స్థానిక నటుల కంటే ఇతర భాషల నటులకు ప్రాధాన్యత ఇవ్వడంపై రవిబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మన నటులు అందుబాటులో ఉన్నా, బయటి నుండి నటులను తీసుకొచ్చి, వారికి తెలుగు డైలాగులు రాక కష్టపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారు రవిబాబు. నితిన్ హీరోగా నటించిన విక్టరీ చిత్రంలో తనకు లాయర్ పాత్ర కోసం సురేష్ రెడ్డి అనే వ్యక్తి అడిగారని అప్పుడు జరిగిన ఓ సంఘటనను పంచుకున్నారు రవిబాబు.నితిన్ హీరోగా, ఆర్ ఆర్ మూవీ మేకర్స్ నిర్మించిన విక్టరీ చిత్రంలో అశుతోష్ రాణా అనే హిందీ నటుడికి ఎక్కువ రెమ్యునరేషన్ ఇస్తున్నారని తెలుసుకుని, రవిబాబు గట్టిగా ప్రశ్నించారట. నాకు తెలుగు వచ్చు, అశుతోష్ రాణాకి తెలుగు రాదు. నా ఇంట్లో నేను ఉంటాను, బిజినెస్ క్లాసులో ఢిల్లీ నుంచో, బాంబే నుంచో రాను. నాకు మేకప్ మేన్, అసిస్టెంట్ లేరు, నా కారు నేను వేసుకొని వస్తాను. ఆంధ్రప్రదేశ్‌లో అతని కంటే 100 రెట్లు ఇమేజ్ నాదే ఎక్కువ అలాంటప్పుడు.. అయినప్పటికీ, తనకంటే అతనికి ఎక్కువ డబ్బులు ఎందుకు ఇస్తున్నారని నిలదీశారట. తన వాదనకు ఆ నిర్మాత దగ్గర సమాధానం లేదని, అతని కంటే చివరకు లక్ష రూపాయలు ఎక్కువ ఇస్తేనే చేస్తానని చెప్పి, ఆ సినిమా చేశానని రవిబాబు గుర్తు చేసుకున్నారు.ఇక్కడ చాలా మంది టాలెంటెడ్ నటులు ఉన్నప్పుడు, ఇతర భాషల నుండి తక్కువ అర్హత కలిగిన నటులను ఎందుకు తీసుకువస్తున్నారని అన్నారు రవిబాబు. దీనికి ఉదాహరణగా, లెజెండ్ సినిమాలో అద్భుతమైన విలన్ పాత్ర పోషించిన జగపతి బాబును ప్రస్తావించారు. జగపతి బాబు మంచి ఆర్టిస్ట్ అని రవిబాబు అన్నారు. జగపతి బాబు వంటి తెలుగు నటులు అందుబాటులో ఉన్నా, మలయాళం, తమిళం నుండి విలన్లను ఎందుకు తీసుకువస్తున్నారని ప్రశ్నించారు. రవిబాబు తన లైఫ్ స్టైల్ గురించి మాట్లాడుతూ.. తాను ఇండస్ట్రీలో పెద్దగా ఎవరితోనూ మాట్లాడానని, పబ్లిక్ ప్లేస్‌లకు, ఫంక్షన్లకు వెళ్ళనని చెప్పారు. ఇద్దరు ముగ్గురితో మాత్రమే తన ఇంటరాక్షన్ పరిమితమని తెలిపారు. పెద్ద కమర్షియల్ దర్శకులు తనకు వేషాలు ఇవ్వరని, వారి ఫోన్లు ఎప్పుడూ రాలేదని ఆయన అన్నారు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## నాకు స్టార్ డమ్ తెచ్చిన సినిమా అదే నన్ను చాలా మార్చేసింది



సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. గుంటూరు కారం సినిమాతో హిట్టు అందుకున్న ఆయన.. ప్రస్తుతం వారణాసి చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత డైరెక్టర్ రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మహేష్, జక్కన్న కాంబోలో వస్తున్న సినిమా కావడంపై వారణాసి కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక గతేడాది నవంబర్ లో ఈ సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకుంది. ఇందులో మహేష్ లుక్స్, మేనరిజం అన్ని కొత్తగా ఉండబోతున్నాయని ఇదివరకే జక్కన్న చెప్పుకొచ్చాడు. ఇక హాలీవుడ్ లో ఇదివరకే ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు రాజమౌళి. వారణాసి గ్లింప్స్ రిలీజ్ అయిన సమయంలో రాజమౌళి, మహేష్, ప్రియాంక, పృథ్వీరాజ్ హాలీవుడ్ లో స్పెషల్ ఇంటర్వ్యూస్ ఇచ్చారు.ఇప్పుడు ఆ వీడియోలను రిలీజ్ చేశారు. హాలీవుడ్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మహేష్ వారణాసి సినిమాతోపాటు తన కెరీర్ కు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ క్రమంలోనే పోకిరి మూవీ గురించి మాట్లాడారు. వారణాసి సినిమాకు ముందు మీ లైఫ్ మార్చిన సినిమా ఏదని అడగ్గా.. మహేష్ స్పందిస్తూ.. "నేను కేవలం 29 సినిమాలు మాత్రమే చేశాను. కానీ 25 ఏళ్లుగా సినీ పరిశ్రమలో ఉన్నాను. చైల్డ్ ఆర్టిస్టుగా కొన్ని చిత్రాలు చేశాను. కానీ నన్ను స్టార్ గా నిలిపిన సినిమా పోకిరి. ఆ మూవీ నన్ను చాలా మార్చేసింది. 2006లో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత ఏం చేయాలి అనే కన్ఫ్యూజన్ సైతం స్టార్ట్ అయ్యింది. ఫ్యాన్స్ అంచనాలు పెరిగిపోయాయి. అంత పెద్ద హిట్టు వచ్చినా నేను కన్ఫ్యూజన్ లో పడ్డాను. ప్రతి సినిమా మనిషిగా నన్ను ఎంతో కొంత మార్చింది" అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మహేష్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.మహేష్ బాబు నటించిన పోకిరి చిత్రానికి డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించారు. ఇందులో ఇలియానా కథానాయికగా నటించగా.. ప్రకాష్ రాజ్ విలన్ పాత్రలో కనిపించారు. ఈ సినిమా సంచలనం సృష్టించింది. ఈ మూవీలోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయ్యాయి. అప్పట్లో దాదాపు రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది.

## ఆనంద క్షణాలను అసహ్యంగా మార్చకండి



మెగా ఫ్యామిలీలో ఆనందం రెట్టింపు అయ్యింది. క్లింకార రాకతో తండ్రిగా ప్రమోషన్ పొందిన రామ్ చరణ్.. ఇప్పుడు మరోసారి తండ్రయ్యారు. ఆయన భార్య ఉపాసన ఇటీవల పండంటి కవలలకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. అపోలో ఆసుపత్రిలో బాబు, పాపకు జన్మనిచ్చింది. దీంతో మెగాస్టార్ చిరంజీవికి, చరణ్ దంపతులకు సినీప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే ఇదిలా ఉంటే.. గతంలో చిరు చేసిన కామెంట్స్ మరోసారి షేర్ చేస్తూ ట్రోలింగ్ చేస్తున్నారు పలువురు నెటిజన్స్. అప్పట్లో మెగా వారసుడి అంటూ మాట్లాడిన మాటలపై ఇష్టానుసారంగా ట్రోల్స్ చేస్తున్నారు. వీటిపై మెగా కోడలు లావణ్య త్రిపాఠి గట్టిగానే స్పందించింది. చిరు గురించి ట్రోల్ చేసేవారికి ఇచ్చిపడేసింది.మెగా కుటుంబంలో ప్రస్తుత జనరేషన్ లో దాదాపు అందరూ అమ్మాయిలే ఉన్నారు. ఈ విషయం గురించి గతంలో ఓ మూవీ ప్రమోషన్లో చిరు మాట్లాడుతూ.. మెగా లెగసీని ముందుకు తీసుకెళ్లే వారసుడి కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. ఇప్పుడు అవే మాటలను కొందరు ట్రోల్ చేస్తున్నారు. ఆడపిల్లలు, మహిళలను చిరంజీవి చులకనగా చూస్తున్నారని విమర్శలు వచ్చాయి. దీనిపై లావణ్య త్రిపాఠి స్పందిస్తూ.. ఇలాంటి చీప్ కామెంట్స్ ఊహించలేదని.. ఆనంద క్షణాలను తమ కామెంట్లతో అసహ్యంగా మార్చకండి అంటూ రాసుకొచ్చారు."సాధారణంగా ఇలాంటి ట్వీట్లను అస్సలు పట్టించుకోకుండా వదిలేస్తాను. కానీ ఈసారి స్పందించక తప్పడం లేదు. ఓ సంతోషకరమైన క్షణాన్ని ఇలా విషపూరితంగా మార్చడం చాలా నీచమైన ఆలోచన. చిరంజీవి కుటుంబంలోని మహిళను, ముఖ్యంగా తన మనవరాళ్లను ఎంతో ప్రేమగా, గౌరవంగా చూసుకుంటారో .. విమర్శలు చేసేవారికి తెలియదు. చిరంజీవి తన కుటుంబానికి ఇచ్చే విలువ చాలా మందికి సాధ్యం కాదు. ఆయన చేసే పనుల్లో 1 శాతం కూడా చేయలేని వాళ్లు.. ఆయన వ్యక్తిత్వం పై కామెంట్స్ చేయడం సరికాదు " అంటూ రాసుకొచ్చారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567